www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA



**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com



సంపుటి : 32 సంచిక : 38 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Friday, May, 29, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00


### కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి

## సిద్ధరామయ్య రాజీనామా



**బెంగుళూరు,మే,28:** కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డిప్యూటీసీఎం డీకేశివకుమార్‌తో కలిసి బె ంగళూరులోని లోక్‌భవన్‌కు వెళ్లిన ఆయన, తనరాజీనామా పత్రాన్ని గవర్నర్ కార్యాలయంలో అందజేశారు. గవర్నర్ అందుబాటులో లేకపో వడంతో, ఆయన ప్రత్యేక కార్యదర్శికి రాజీనామా పత్రాన్ని సమర్పించిన ట్లు సిద్ధరామయ్య స్వయంగా వెల్లడించారు. అనంతరం డీకే శివకుమా ర్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్ఠానం సూచనల మేరకే తాను రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు. ఈసందర్భంగా సిద్ధరామయ్య కొంత భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.

# అంతర్రాష్ట్ర జలవివాదాలు..

## జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలి

- కెన్-బెట్వా ప్రాజెక్టును ఉదహరించిన ప్రధాని మోదీ
- జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని సూచన
- సకాలంలో అనుమతులు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ ద్వారా సమస్యలను అధిగమించాలన్న మోదీ
- ఆయా రాష్ట్రాల్లోని రూ.30 వేల కోట్ల అభివృద్ధి పనులపై సమీక్ష



న్యూఢిల్లీ,మే,28: అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక సూచన చేశారు. ఈ మేరకు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు సూచించారు. సకాలంలో అనుమతులు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కెన్-బెట్వా ప్రాజెక్టు నమూనాను ఉదహరించారు. భారతదేశంలో మొట్టమొదటి నదుల అనుసంధాన ప్రాజెక్టు కెన్-బెట్వా ప్రాజెక్టు. మధ్యప్రదేశ్‌లోని కెన్ నదిలో ఉన్న అదనపు జలాలను కాలువ ద్వారా ఉత్తరప్రదేశ్‌లోని బెట్వా నదికి మళ్లిస్తారు. ఈ నేపథ్యంలో మోదీ మాట్లాడుతూ, రాష్ట్రాల మధ్య నీటి సమస్యల పరిష్కారానికి ఇది ఆదర్శ మోడల్‌గా పేర్కొన్నారు. ప్రధాని మోదీ కెన్- బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం, ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ - అర్బన్ 2.0ను కూడా సమీక్షించారు. ఆయా నగరాల్లో రూఫ్ టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలను అన్వేషించాలని అన్నారు.



### మమతా బెనర్జీకి

## మరో భారీ షాక్..

**అధికార ప్రతినిధి శంతను సేన్ రాజీనామా**

**కోల్‌కత్తా,మే,28:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నాయకులు వరుసగా రాజీనామా చేస్తున్నారు. తాజాగా సీనియర్ నాయకుడు, మాజీ రాజ్యసభ ఎంపీ డాక్టర్ శంతను సేన్‌పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేశారు. నిన్న కకోలీ దస్తీదార్ ఘోష్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు అన్ని పదవులకు రాజీనామా చేశారు. ఈ రాజీనామా మరుసటి రోజే శంతను సేన్‌షాకిచ్చారు.

### కేసీఆర్‌కు రాజకీయ

# భిక్ష పెట్టిందే ఎన్టీఆర్

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్



**హైదరాబాద్,మే,28:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని అమీర్‌పేట మైత్రివనం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్,అజారుద్దీన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, నందమూరి కుటుంబ సభ్యులు, నటుడు మంచు మనోజ్, దర్శకుడు బోయపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్‌జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిందే ఎన్టీఆర్ అన్నారు. అన్నఎన్టీఆర్ లేకుంటే మీరు నాయ కుడు అయ్యారా అని నిలదీశారు. అన్న నీడన బతికినమీరు ఆయన గు రించితక్కువ చేసి మాట్లాడటమే మిటని ప్రశ్నించారు.

### శివకుమార్ నివాసంలో

## సంబరాలు..!



**బెంగుళూరు,మే,28:** కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చే స్తున్నట్లు ప్రకటించారు. నేడు తనఅధికారిక నివాసం 'కావేరి'లో ఏర్పా టు చేసినఅల్పాహార విందు సమావేశంలో ఆయనఈనిర్ణయాన్నివెల్లడించారు. దీంతో ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర కాంగ్రెస్‌అధ్యక్షుడు డీకే శివకు మార్ తదుపరి సీఎంగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ వార్త వెలువడగానే బెంగళూరులోని సదాశివనగర్‌లో ఉన్న డీకే శివకుమార్ నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఆయన మద్దతుదారులు,అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి నినాదాలు చేస్తూ, మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు.

### కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్

## పూర్తి కావొచ్చింది: అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,మే,28: తెలంగాణ రాష్ట్రంలోని కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్ల డించారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతు ందని అన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్ సిటీ రై ళ్లను తయారు చేస్తుందని అన్నారు. కాజీపేట రైల్వే తయారీ యూ నిట్‌పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇక్కడ తయారయ్యే రైళ్లను దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయని అన్నారు.



## బీజేపీలో కీలక మార్పులు..!

- ఢిల్లీకి హర్ష్ మల్హోత్రా, పంజాబ్‌కు కేవల్ సింగ్ ధిల్లాన్ నియామకం

**న్యూఢిల్లీ,మే,28:** భారతీయ జనతా పార్టీ(బీజేపీ) అధిష్ఠానం పలు రాష్ట్రాల్లో పార్టీ నాయకత్వంలో కీలక మార్పులు చేసింది. ఢిల్లీ, పంజాబ్, హర్యానా,త్రిపుర రాష్ట్రాలకు కొత్త పార్టీ అధ్యక్షులను నియమిస్తూ నేడు ఉత్తర్వులు జారీచేసింది. ఈనియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయనిబీజేపీ జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. తాజా మార్పుల ప్రకారం కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు,రోడ్డు రవాణా శాఖ సహాయ మంత్రిగా ఉన్నహర్ష్ మల్హోత్రాకు ఢిల్లీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. వీరేంద్రసచ్‌దేవా స్థానంలో ఆయన ఈ పదవిని చేపట్టనున్నారు. హర్యానా బీజేపీ నూతన అధ్యక్షురాలిగాడాక్టర్ అర్చనా గుప్తాను,పంజాబ్ రాష్ట్ర అధ్యక్షుడిగా సర్దార్ కేవల్ సింగ్ ధి ల్లాన్‌ను, త్రిపుర సారథిగా డాక్టర్ అభిషేక్ దేబ్రాయ్‌ను నియమించారు.



## సరికొత్త చరిత్ర...

### రాయదుర్గంలో ఎకరా రూ.237 కోట్లు..!

**హైదరాబాద్,మే,28:** హైదరాబాద్ నగరంలో భూమి మరోసారి రికార్డు ధర పలికింది. టీజీఐఐసీ వేలంలో ఎకరా భూమి రూ. 237 కోట్లు పలికి సరికొత్త రికార్డును సృష్టించింది. రాయదుర్గంలోని పాన్ మక్తాలోని సర్వే నెంబర్ 83/1లో 6 ఎకరాల 29 గుంటలకు వేలం వేశారు. ఈ క్రమంలో టీజీఐఐసీ భూముల వేలానికి అనూహ్య స్పందన లభించింది. ఈ వేలంలో భూమిని గౌర వెంచర్స్ దక్కించుకుంది. గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఇదే ప్రాంతంలో ఎకరం ధర రూ. 177 కోట్లు పలికిన విషయం తెలిసిందే.

## లైకులు, ఫాలోవర్లే ఎర..!

### రీల్స్ చేసే యువతకు పాక్ గూఢచార సంస్థ వల!



- సోషల్ మీడియా రీల్స్ చేసేవారిని లక్ష్యంగా చేసుకున్న ఐఎస్ఐ

**హైదరాబాద్,మే,28:** భారత్‌లో గూఢచర్యం కోసం పాకిస్థాన్ గూఢచార సంస్థఐఎస్ఐ సరికొత్త, ప్రమాదకరమైన మార్గాన్ని ఎంచుకుంది. సోషల్ మీడియాలో పాప్యులారిటీ, లైకులు, ఫాలోవర్ల కోసం రీల్స్ చేసే యు వతనే లక్ష్యంగా చేసుకుని వారిని గూఢచర్యం ఉచ్చులోకి లాగుతోంది. ఈవిధంగా దేశానికి సంబంధించిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని రాబడుతోంది. గత ఏడాది కాలంలో ఇలాంటి గూఢచర్యం కేసుల్లో అరెస్టుల సంఖ్యగణనీయంగా పెరిగిందని భారత నిఘా వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పాకిస్థాన్‌లో ఉన్న కొందరు ఐఎస్ఐ హ్యాండ్లర్లు, రిక్రూటర్లు సోషల్ మీడియాలో చురుగ్గా ఉ ండే, రీల్స్ చేసే వారిని నిరంతరం గమనిస్తుంటారు. వీరు వందల కొద్దీ నకిలీ ఖాతాలను సృష్టించి,లక్ష్యంగా చేసుకున్న వారి రీల్స్‌కు లైకులు, కామెంట్లు పెడుతూ ఎంగేజ్‌మెంట్ పెంచుతారు. ఈ ఆశకు చాలామంది యువత సులభంగా లొంగిపోతున్నారని ఓ ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి తెలిపారు. మొదట వారిని ఏమి చేయాలో చెప్పకుండా, కేవలం కొన్ని నిర్దిష్ట ప్రదేశాల్లో వీడియోలు తీసి పంపమని అడుగుతారు.

### విజయన్ ఇమేజ్ డ్యామేజ్ చేసేందుకే

# ఈడీ దాడులు...

- పినరయి విజయన్ నివాసంలో ఈడీ సోదాలు..
- తీవ్రంగా స్పందించిన సీపీఐ రామకృష్ణ



**హైదరాబాద్,మే,28:** కేరళ మాజీముఖ్యమంత్రి పినరయి విజయన్ నివా సంలో ఈడీ అధికారులు నిన్న సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈవ్యవహారం దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఈ దాడులపై ఏపీ సీపీఐ నేత రామకృష్ణ తీవ్రంగా స్పందించారు. దాడులను ఖం డిం చిన ఆయన... సోదాలు నిర్వహించిన అధికారులు ఒట్టి చేతులతోనే వెనక్కి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. పదేళ్ల పాటు కేరళ ముఖ్యమంత్రిగా ఉన్న విజయన్‌కు ప్రజల్లో మంచి ఇమేజ్ ఉందని... ఆఇమేజ్ డ్యామేజ్ చేసేందుకే ఈడీ దాడులు జరిగా యని రామకృష్ణ విమర్శించారు. మోదీ ప్రధాని అయినప్పటి నుంచి ప్రతిపక్ష నేతలపై ఈడీ దాడులు, అక్రమ కేసులు సాధారణమై పోయా యనిదుయ్యబట్టారు. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ శిసోడియా విషయ ంలో కూడా ఇదే జరిగిందని రామకృష్ణ అన్నారు. బీజేపీ కండువా క ప్పుకునే వారు ఎవరైనా సరే వారిపై ఎలాంటి దాడులు జరగవని చెప్పారు.

# త్యాగం, విశ్వాసం, విధేయతలకు ప్రతీకగా.. బక్రీద్ ..





అలంపూర్ నియోజకవర్గం , మే 28 ప్రజాదర్బార్ : అలంపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ముస్లిం సోదరులు గురువారం బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన రాజోలిలో గవర్నమెంట్ ఖాజీ ముక్తార్ మియా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు గ్రామంలోని మర్కస్ మసీదు నుండి పవిత్ర ఖురాన్ శ్లోకమును స్మరిస్తూ పురవీధుల గుండా నడుచుకుంటూ ఈదుగా ప్రాంతమును చేరుకోవడం జరిగింది అనంతరం ఆయన బక్రీద్ పండుగను గూర్చి మహనీయుల చరిత్రను స్మరించుకుంటూ దేవుడు పెట్టిన పరీక్షను ప్రవక్త గారు ఏ విధంగా నెగ్గారో క్లుప్తంగా ముస్లిం సోదరులకు వివరించడం జరిగింది. హజ్ యాత్రికులు మక్కాలో తమ ఆచారాలను పాటిస్తుండగా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు దైవభక్తికి చిహ్నంగా.. తన పుత్రుడిని బలి ఇవ్వడానికి సిద్ధపడిన దైవ ప్రవక్త ఇబ్రహీం (అలైహి వ సల్లం) అల్లాహ్ పై సంపూర్ణ విశ్వాసం ప్రదర్శించిన ఘట్టాన్ని స్మరించుకుంటూ.. బక్రీద్ పండుగ చేసుకుంటారు. దివ్య ఖురాన్ ప్రకారం.. ఇబ్రహీం కు తన కుమారుడైన ఇస్మాయిల్ (అ.స)ను బలి ఇస్తున్నట్లు పదే పదే కలలు వచ్చేవి. తాను అమితంగా ప్రేమించే దానిని త్యాగం చేయమని అల్లాహ్ నుంచి వచ్చిన ఆజ్ఞగా దీనిని గుర్తించడం జరిగింది. ఇబ్రహీం తన కుమారుడితో నా ప్రియమైన కుమారుడా..! నిన్ను బలి ఇవ్వాలని నాకు కల వచ్చింది అని చెప్పాడు. దానికి ఇస్మాయిల్ నా ప్రియ తండ్రి..! ఆ ఆజ్ఞ ప్రకారమే చేయండి. అని సమాధానం ఇవ్వగా ..తనకు దైవం పై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని ప్రదర్శించాడు. కానీ ..అతడు సైతాన్ ను రాళ్లతో కొట్టి తరిమేశాడు. కుమారుడి కళ్ళకు గంతలు కట్టి దైవాజ్ఞ ప్రకారం బలి



ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఇబ్రహీం ఆ అపార భక్తికి మెచ్చిన అల్లాహ్ ఇస్మాయిల్ స్థానంలో పొట్టేలు ( దుంబా) ను ఉంచడంతో దాని బలి ఇచ్చాడు. దైవాజ్ఞను పాటించడంలో ప్రవక్త ఇబ్రహీం సంసిద్ధత, నిబద్ధతను తెలుసుకోవడానికి పెట్టిన పరీక్ష ఇది .త్యాగం, విశ్వాసం, విధేయతలకు ప్రతీకగా ఈ సంఘటన ను స్మరించుకుంటూ ఇబ్రహీం, ఇస్మాయిల్ ల ఆదర్శాన్ని గౌరవిస్తూ విశ్వాసులు కుర్బానీ(బలి) ని అర్పిస్తారు అంటూ వివరంగా తెలియజేశారు అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజోలి ఎస్ఐ గోకారి ఆధ్వర్యంలో.. ఏఎస్ఐ ప్రేమ్ కుమార్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు మౌలానా ఫారూఖ్, హాజీలు, ఆఫీసులు హఫీస్ లు,ఈద్గా కమిటీ సభ్యులు, మాజీ జెడ్పి కో ఆప్షన్ సభ్యులు నిషాక్ మరియు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

(ప్రజాదర్బార్నేరేడుచర్ల:స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేయబడిన మహానాడు కార్యక్రమం నేరేడుచర్ల మండల కేంద్రంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి ఆశయాల కొరకు అనునిత్యం కృషి చేసిన వ్యక్తి అన్న ఎన్ టి ఆర్ పై ఉన్న ప్రజాదరణ అభిమానం చెక్కుచెదరని లేదంటే అదీ తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేసిన శాశ్వత ప్రజా సంక్షేమ పథకాలనీ రెండు రూపాయల కిలో బియ్యం ,మండల వ్యవస్థ, బీసీలకు యువత కు రాజకీయ చైతన్యం, కల్పించారు పలుకులు మాట్లాడారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు పొనుగోటి జంగారావు, లు పేర్కొన్నారు. అన్న జయంతి సంధర్భంగా పేదలకు అన్నదాన, కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి చందమళ్ళ వెంకన్న,



మండల పార్టీ కార్యదర్శి పచ్చిపాల వెంకన్న ,ఏనుగంటి పుల్లయ్య చౌదరి, కర్నె నాగిరెడ్డి, బొలిశెట్టి శంకర్ ,షేక్ ఖాశీం, దొండపాటి నరేందర్ రెడ్డి, వలికి లక్ష్మయ్య ,చింతల నాగేశ్వరరావు , ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# అవయవ దానం చేసిన సుప్రియ

## --పలువురి జీవితాల్లో వెలుగులు ప్రసరించి మానవత్వం చాటుకున్న సుప్రియ.

జగిత్యాల, మే28,(ప్రజాదర్బార్)జగిత్యాల పట్టణం లోని హనుమాన్ వాడ కు చెందిన అక్కపెల్లి ప్రవీణ్ సతీమణి సుప్రియ (25) అనే మహిళ స్కూటీ బండి నడిపించడం నేర్చుకునే క్రమంలో బండి పై నుండి ప్రమాదవశాత్తు పడి తలకు బలమైన గాయాలు కాగా, చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఆమెను హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కి తీసుకెళ్లాలని సూచించారు.గత 3 రోజులుగా యశోద ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉంచి వైద్యులు చికిత్స అందించారు. కానీ ఆమె ఆరోగ్యం కుదుటపడక పోగా మరింత విషమంగా మారి బ్రెయిన్ డెడ్ (జీవన్మృతురాలు) అయిందని తాను తిరిగి కోల్కోవడం కష్టతరమని డాక్టర్లు నిర్ధారణ చేశారు.గత మూడు రోజులుగా మృత్యువు తో పోరాడిన సుప్రియ గతరాత్రి తుది శ్వాస విడిచారు.దీనితో ఆమె భర్త అక్కపెల్లి ప్రవీణ్, కుటుంబ సభ్యులు మహిళ అవయవాలను స్వచందంగా దానం చేయడానికి ముందుకు రావడంతో, ఆసుపత్రి వైద్యులు జీవన్ దాన్ ప్రతినిధుల తో మాట్లాడి అవయవ దానం చేయడానికి కావాల్సిన ఏర్పాట్లు చేశారు.దీనితో సుప్రియ శరీరంలోని ప్రధాన అవయవాలైన గుండె, ఊపిరితిత్తులు, కళ్ళు, మూత్రపిండాలు, కాలేయం ను జీవన్ దాన్ ప్రతినిధులు సేకరించి అనంతరం వారు మృతురాలి కుటుంబ



సభ్యులతో మాట్లాడుతూ ఈ అవయవాలతో చాలా మంది జీవితాల్లో కొత్త వెలుగులు ప్రసరింపజేసిందని సుప్రియను కొనియాడారు., ఆమెకు భర్త ఇద్దరు కూతుర్లు తేజశ్రీ (6), వైష్ణక (3) ఉన్నారు అతి చిన్న వయసులో ఇద్దరు పిల్లలని వీడి అనంత లోకాలకు వెళ్లిన సుప్రియ ఉదంతం తెలిసిన ప్రతి ఒక్కరు ఒక వైపు కొనియాడుతుంటే, మరోవైపు కుటుంబ సభ్యులు, ప్రాంత ప్రజలు చిన్న పిల్లలను చూసి కన్నీటి పర్యంతమౌతున్నారు.ఇక మరికొందరు పట్టణ ప్రముఖులు సుప్రియ చిరంజీవిగా మిగిలిపోయిందని ప్రశంసిస్తున్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే వరకూ

# ఇదే చొరవతో పని చేయాలి

## - జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు-తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలి-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్-ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, మే -28:ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగిసే వరకూ అధికారులు ఇదే చొరవతో పని చేస్తూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధాన్యం సేకరణ, తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం, అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం కొనుగోలు కేంద్రాల వద్ద నుండి అపరల్ పార్క్ కు హమాలీలను తరలించడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫ రాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ గురువారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందకుండా అధికారులు అవగాహన కల్పించి, ధాన్యం కొనుగోలు చేస్తామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వారీగా ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ పై ఆరా తీసి, ప్రక్రియ వేగవంతంగా సజావుగా పూర్తయ్యేవరకు అధికారులు ఇదే చొరవతో పని చేయాలని, రాబోయే వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని అన్నారు. కేంద్రాలలో ఉన్న హమాలీలను ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం



అపరల్ పార్క్ కు తరలించాలని, తద్వారా వాహనాలు తొందరగా అన్ లోడింగ్ జరిగి అవసరమైన కేంద్రాలకు వాహనాలను పంపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. చేసిన ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల కొరత లేకుండా సరైన పర్యవే క్షణ చేయాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా చూడాలని ఆదేశించారు. మిల్లర్లు వారికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడింది ఎన్టీఆర్ మాత్రమే...!

## 103వ జయంతి సందర్భంగా ఎన్ టి ఆర్ కు ఘనంగా నివాళులు

ప్రజా దర్బార్ గరిడేపల్లి-తెలుగు నేలపై ఎందరో మహానుభావులు జన్మించారు కానీ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పి, వారి గుండెల్లో దేవుడిగా కొలువైన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ అసెంబ్లీ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్, అన్నారు ఆయన కేవలం ఒక వ్యక్తి కాదు... ఒక వ్యవస్థ, ఒక ప్రభంజనం అని అన్నారు గురువారం ఆయన 103వ జయంతి సందర్భంగా గరిడేపల్లి మండలం పొనుగోడు , గరిడేపల్లి మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, వెంకటేశ్వరస్వామి అంటే ఇప్పటికీ తెలుగువారికి ఎన్టీఆర్ రూపమే గుర్తుకొస్తుందన్నారు ఆయన పాత్రల్లోని గాంభీర్యం, డైలాగ్ డెలివరీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయని కేవలం దేవుడి పాత్రలే కాదు... రావణాసురుడు, దుర్యోధనుడు వంటి ప్రతి నాయక పాత్రలకు కూడా ఆయన తన నటనతో ఒక కొత్త గౌరవాన్ని తెచ్చారన్నారు . 60 ఏళ్ల వయసులో, ఎంతోమంది రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ 1982లో 'తెలుగుదేశం' పార్టీని స్థాపించి. "తెలుగువారి ఆత్మగౌరవం" అనే నినాదంతో చైతన్య రథంపై ఆయన చేసిన పర్యటనలు ఒక చరిత్ర అన్నారు రెండు రూపాయలకే కిలో బియ్యంజనతా వస్త్రాలు , పక్కా గృహాలు , పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించడం ఆస్తిలో మహిళలకు సమాన హక్కు ,మండల వ్యవస్థ ఏర్పాటుచేసి పరిపాలనను ప్రజల వద్దకు చేర్చిన ఘనుడు ఎన్టీఆర్ అని కొనియాడారునటుడిగా మూడు వందలకు పైగా చిత్రాల్లో నటించి మెప్పించినా, జననాయకుడిగా కోట్లాది మంది గుండెల్లో స్థానం సంపాదించినా అది ఒక్క ఎన్టీఆర్కే సాధ్యమైందన్నారు .ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా... తెలుగు భాష ఉన్నంతవరకు, తెలుగు సినిమా ఉన్నంతవరకు, తెలుగుజాతి ఉన్నంతవరకు 'అన్నగారు'గా ఆయన మన హృదయాల్లో చిరంజీవిగానే





ఉంటారన్నారు. అంతకు ముందు గరిడేపల్లి లో పండ్లు పంపిణీ చేయడం పొనుగోడు గ్రామంలో పేదలకు పులిహార పంపిణీ చేశారు . తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జుట్టుకొండ సోమయ్య, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వీరఅభిమాని స్థానిక ఉపసర్పంచ్ జోగు అరవింద రెడ్డి , తెలుగుదేశం పార్టీ గరిడేపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కీసరి నాగయ్య ముదిరాజ్ , పోలగాని సురేష్ గౌడ్ , పాతకోటి లింగారెడ్డి, మాజీ సర్పంచు నందిపాటి సైదులు , బిల్లా వెంకటేశ్వర్లు , బాల్తు రామనాథం , సింగిరెడ్డి వెంకటరెడ్డి , బాల్త్ భాస్కర్ , దొంతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, నందిపాటి బోడయ్య , చామకూరి వెంకటప్పయ్య జుట్టుకొండ అరుణ, ఎన్టీఆర్ అభిమానులు యువత తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలి



ప్రజాదర్బార్ హుజుర్నగర్ మే28: ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని దేశ వ్యాప్తంగా చేయిస్తున్నటువంటి ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియ మన తెలంగాణ రాష్ట్రంలో కూడా వచ్చే జూన్ నెల 25న ప్రారంభమవుతుందని, దానిలో భాగంగా భారతీయ జనతా పార్టీ తరపున ప్రతి పోలింగ్ బూత్ కు కూడా ఒక బూత్ లెవెల్ ఏజెంట్ ను నియమించడం జరిగిందని, ఈ ప్రక్రియలో పార్టీ తరపున బిఎల్ఎ ల పూర్తి సహకారం ఎలక్షన్ కమిషన్ కు ఉంటుందని అలాగే ఈ ప్రక్రియలో ఎలా పాల్గొనాలి, ఏం చేయాలనే విధివిధానాలను దీనా లందరికీ కూడా ఈరోజు నిర్వహించిన కార్యశాల లో భాగంగా తెలియజేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ ప్రక్రియ తర్వాత నన్న ఓటర్ల జాబితాలో తప్పులుతడకలు లేకుండా పూర్తి పారదర్శకంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పిడమర్తి చంద్రయ్య, రూరల్ మండల అధ్యక్షుడు నారపురెడ్డి, సోమగాని ప్రదీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, రాళ్లబండి రామారావు, మాడుగుల లక్ష్మీనారాయణ, బెల్లంకొండ నరేష్, సతి బలవంత సింగ్, కామళ్ళ వంశీ, జనార్దన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నరసయ్య, వేముల నరేష్ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మే 30న జరిగే హాల్ హమాలీ సంఘం

# 4వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

## హాల్ హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న.

మహబూబాబాద్ టౌన్ మే 28 (ప్రజాదర్బార్): ఈ నెల 30న జనగాంలో నిర్వహించనున్న హాల్ హమాలీ సంఘం 4వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని హాల్ హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర మహాసభల విజయవంతంకై జిల్లా కేంద్రంలోని మార్కెట్, కోల్డ్ స్టోరేజ్‌లు, పత్తి మిల్లులు, రైస్ మిల్లులు, మిర్చి యార్డులు, హమాలీ అడ్డాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హాల్ హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హమాలీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీలకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, పెన్షన్, పిల్లలకు స్కాలర్షిప్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. అలాగే ప్రతి హమాలీ కార్మికుడికి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కల్పించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి నెలకు రూ.6,000 పెన్షన్ ఇవ్వాలని, ఇండ్లు లేని నిరుపేద హమాలీలకు ఇళ్ల స్థలాలు మరియు ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. సంవత్సరంలో కేవలం నాలుగు నెలలే పని దొరకడంతో మిగతా కాలంలో హమాలీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ప్రత్యేకంగా ప్రభుత్వ ఉపాధి కల్పించాలని అన్నారు. అసంఘటిత




రంగ కార్మికులకు కనీస వేతనంగా రూ.26,000 అమలు చేయాలని, పని ప్రదేశాల్లో మంచినీరు, విశ్రాంతి గదులు, సైకిల్ షెడ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హమాలీ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకన్న, హేమ, లక్ష్మణ్, లాలు, కాంతి, బాలు, మన్ని, జ్యోతి, రాజేష్, హరి, సేవ్య, నవీన్, రాజు, రాము, మోహన్, ప్రసాద్, రంగన్న, మహేందర్, మల్లేష్, శ్రీను, రవి, ఐలయ్య, సారయ్య, బిచ్చ వెంకటనారాయణ, సాగర్, గణేష్, శ్రీరామ్, నరేష్, వినోద్, శ్రీనివాస్, చందు, లింగం, వెంకటయ్య పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు

## 103వ జయంతి సందర్భంగా మాజీ సీఎం ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు



ప్రజా దర్బార్ గరిడేపల్లి –తెలుగు నేలపై ఎందరో మహానుభావులు జన్మించారు కానీ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పి, వారి గుండెల్లో దేవుడిగా కొలువైన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ అసెంబ్లీ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు ఆయన కేవలం ఒక వ్యక్తి కాదు... ఒక వ్యవస్థ, ఒక ప్రభంజనం అని అన్నారు గురువారం ఆయన 103వ జయంతి సందర్భంగా గరిడేపల్లి మండలం పొనుగోడు , గరిడేపల్లి మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.

శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, వెంకటేశ్వరస్వామి అంటే ఇప్పటికీ తెలుగువారికి ఎన్టీఆర్ రూపమే గుర్తుకొస్తుందన్నారు ఆయన పాత్రల్లోని గాంభీర్యం, డైలాగ్ డెలివరీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయని కేవలం దేవుడి పాత్రలే కాదు... రావణాసురుడు, దుర్యోధనుడు వంటి ప్రతి నాయక పాత్రలకు కూడా ఆయన తన నటనతో ఒక కొత్త గౌరవాన్ని తెచ్చారన్నారు . 60 ఏళ్ల వయసులో, ఎంతోమంది రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ 1982లో 'తెలుగుదేశం' పార్టీని స్థాపించి. "తెలుగువారి ఆత్మగౌరవం" అనే నినాదంతో చైతన్య రథంపై ఆయన చేసిన పర్యటనలు ఒక చరిత్ర అన్నారు రెండు రూపాయలకే కిలో బియ్యం జనతా వస్త్రాలు , పక్కా గృహాలు , పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించడం ఆస్తిలో మహిళలకు సమాన హక్కు ,మండల వ్యవస్థ ఏర్పాటుచేసి పరిపాలనను ప్రజల వద్దకు చేర్చిన ఘనుడు ఎన్టీఆర్ అని కొనియాడారు నటుడిగా మూడు వందలకు పైగా చిత్రాల్లో నటించి మెప్పించినా, జననాయకుడిగా కోట్లాది మంది గుండెల్లో స్థానం సంపాదించినా అది ఒక్క ఎన్టీఆర్కే సాధ్యమైందన్నారు .ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా... తెలుగు భాష ఉన్నంతవరకు, తెలుగు సినిమా ఉన్నంతవరకు, తెలుగుజాతి ఉన్నంతవరకు 'అన్నగారు'గా ఆయన మన హృదయాల్లో చిరంజీవిగానే ఉంటారన్నారు. అంతకు ముందు గరిడేపల్లి లో పండ్లు పంపిణీ చేయడం పొనుగోడు గ్రామంలో పేదలకు పులిహోర పంపిణీ చేశారు . తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జుట్టుకొండ సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వీరఅభిమాని స్థానిక ఉపసర్పంచ్ జోగు అరవింద రెడ్డి , తెలుగుదేశం పార్టీ గరిడేపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కీసరి నాగయ్య ముదిరాజ్ , పోలగాని సురేష్ గౌడ్ , పాతకోటి లింగారెడ్డి మాజీ సర్పంచు నందిపాటి సైదులు , బిల్లా వెంకటేశ్వర్లు , బాల్తు రామనాథం , సింగిరెడ్డి వెంకటరెడ్డి , బాల్త్ భాస్కర్ , దొంతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, నందిపాటి బోడయ్య , చామకూరి వెంకటప్పయ్య జుట్టుకొండ అరుణ , ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# జవహర్ నగర్ లో బక్రీద్ రోజున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు

ప్రజాదర్బార్ / జవహర్ నగర్ : త్యాగానికి ప్రతిరూపంగా నిలిచేదే బక్రీద్ పండుగ అని పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాషామియా ప్రధాన కార్యదర్శి టి కాలేషా లు అన్నారు గురువారం జవహర్ నగర్ పరిధిలోని పలు కాలనీలోని ఈద్గాలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను పునస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని అల్లా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని వారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో షేక్ అహ్మద్ సయ్యద్ ముబాసిర్ మోయినుద్దిన్ షేక్ అహ్మద్ భాషా



ఎండి నూరుద్దీన్ షాబుద్దీన్ షేక్ సుల్తాన్ ఎండి జావిద్ భూషణ్ ఎండి వహీద్ ఎండి షఫీ అభి ఆసిఫ్ ఖాన్ టి మస్తాన్ ఎండి సోహెల్ ఎండి మోహిత్ అజీమ్ బషీర్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రాల పై తనిఖీలు నిలిపివేయాలి..

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు వినతి పత్రం అందజేసిన- ఆర్.ఎం.పి పి.ఎం.పి సిపి అండ్ ఈపి సంఘం నాయకులు

చర్ల మే 28 ప్రజా దర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఇటీవల కాలములో గ్రామీణ వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రాల పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల తనిఖీల ప్రత్యే క బృందం ఆకస్మి కంగా తనిఖీలు నిర్వహించి జరిమా ణాలు విధిస్తున్నారని,దీంతో గ్రామీణ వైద్యులు తీవ్రం గా నష్టపోయి మానసిక ఆందోళన గురౌతు న్నామని గ్రామీణ వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రాలపై అధికారు లు తనిఖీలు నిలిపివే యాలని ఆకాంక్షిస్తూ చర్ల పర్య టనకు వచ్చిన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తె ల్లం.వెంకట్రావు గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఆర్.ఎం.పి పిఎంపి సిపి,ఈపి సంఘం జిల్లా అధ్యక్షులు పి.వెంకటే శ్వర్లు,మండల గౌరవ అధ్యక్షులు కొప్పుల రాంబాబు,మండల అధ్యక్షు లు తాళ్లూరి రంగారావు,ప్రధాన కార్యదర్శి ఎడారి శ్రీని వాస రావు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని గురువారం అందజేశారు.గ్రామీణ వైద్యులు ఉన్నతమైన చదు వులు చదువుకొని ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలిపోకుండా స్వయం ఉపాధి కొరకు ఉన్నత చదు వులు చదువుకున్న వైద్యులు ఎంబిబిఎ స్,ఎంఎస్, ఎండి గైనకా లజిస్ట్,ఆర్థోపెడిక్ క్వాలిఫైడ్ ప్రైవేట్ నర్సింగ్ హోమ్ కార్పొరేట్ వైద్యశాలలోని వైద్యుల దగ్గర ఐదు నుండి పది సంవత్సరాల వరకు పనిచే సిన అనుభవంతోనే గ్రామీణ ప్రాంతాలలోనే నిరుపేద ప్రజలకు గత 20,30 సంవత్సరాల అనుభవంతో ప్రథమ చికిత్సలు అందించి ప్రజలకు సేవ చేస్తూ మా కుటుంబాలను పోషించు కుంటున్నామని పేర్కొన్నా రు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ వైద్యులను గుర్తించి మాకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి తలెత్తుతున్న కొత్త కొత్త వ్యాధులపై అవగాహన కల్పించి మా సేవ లను ప్రభుత్వం ఉపయోగించుకోవాలని



ఎమ్మె ల్యేకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆకస్మికముగా మా ప్రథమ చికిత్స కేంద్రా లపై తనిఖీలు నిర్వ హించి జరిమానాలు విధించడం వలన మా కుటుంబాలు రోడ్డున పడుతు న్నాయని, ఆర్ఎం పి పి.ఎం.పి ప్రథమ చికిత్స కేంద్రాలపై తనిఖీల ను నిలిపివేసి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ ఎమ్మెల్యేకి ఇచ్చిన అనంతపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సం ఘం జిల్లా అధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు,మండల గౌరవ అధ్యక్షులు కొప్పుల రాంబాబు,పోచం అనంతరా ములు మండల అధ్యక్షులు తాళ్లూరి రంగారావు మండల ప్రధాన కార్యదర్శి ఎడారి శ్రీనివాస రావు, మండల మాజీ అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు, మండల సీనియర్ నాయకులు పుప్పాల రంజిత్ కుమార్,కిరణ్ ,దాగం శ్రీనివాసరావు,బోళ్ల వెంకటే శ్వర్లు,ఇర్పా మురళి,సాధన పల్లి మహేష్,చింత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మే 31న ఉచిత వైద్య శిబిరం

చేవెళ్ల, మే 28(ప్రజాదర్బార్ ): చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పామెన సమీపంలోని సంస్కృతి స్కూల్లో ఈ నెల 31న నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతా వెంకట్రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిమ్స్ ఫౌండేషన్, టీమ్ కమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత జీర్ణవ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు.శిబిరంలో అల్ట్రాసౌండ్ అబ్డోమెన్, యూజీఐ ఎండోస్కోపీ, రక్త పరీక్షలు, ఫైబ్రో స్కాన్, హెచ్పైలోరీ, సీరం క్రియాటినిన్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో నిర్వహించే ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ ప్రజలతో




పాటు పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు దావల్గారి గోపాల్రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, సంస్కృతి స్కూల్ డైరెక్టర్ అత్తెల్లి శశిపాల్రెడ్డి, నాయకులు ఎర్ర గోపాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూ చర్ .సీటీ.స్కిల్ యూనివర్సిటీ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రులు. పొంగులేటి. శ్రీధర్ బాబు

ప్రజాధర్బార్. కందుకూరు. మే. 28 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీ స్కిల్ యూనివర్సిటీ కార్యాలయ. పనులను పరిశీలించిన. మంత్రి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఐటీ శాఖ మాత్యులు. దుద్దిల్లా శ్రీధర్ బాబు ఫ్యూచర్ సిటీ పనులను పరిశీలించారు.ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికం కానుందిఅని. మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుఅన్నారు ఫ్యూచర్. సీటీ మహా గొప్ప నగరంగా మారాబోతుందని మంత్రి పొంగులేటి అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (ఎఫ్సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా దుద్ది ల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఫ్యూచర్ సిటీని అత్యధిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తుందన్నారు విద్య నైపుణ్య అభివృద్ధి ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలువబోతుందని



తెలిపారు. ఫ్యూ చర్. సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు నిర్మాణ పనులను నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఫ్యూచర్ సిటీ దేశంలోనే అత్యుత్తమ మౌలిక వసతులు సాంకేతిక పరిజ్ఞానం సుస్థిర అభివృద్ధి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చివరి గింజ వరకూ కొంటాం రైతులు ఆందోళన చెందవద్దు

## - వాహనాలు,హమాలీల కొరత వల్ల కొంత ఇబ్బంది కలుగుతుంది - ఇది రైతు ప్రభుత్వం ఎఒక్కరైతుకు నష్టం జరగనివ్వం-నగునూర్ వద్ద కొనుగోలు కేంద్రం సందర్శించి రైతులకు భరోసా- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

ప్రజాదర్బార్,కరీంనగర్ రూరల్ :వరి ధాన్యం చివరి గింజ వరకూ కొంటామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.కరీంనగర్ మండలం నగునూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి అక్కడినుండే అధికారులతో మాట్లాడి ప్రత్యేక గోదాంలను కేటాయించే విధంగా సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులతో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని చివరి గింజవరకూ కొనుగోలు చేస్తామని వారంలోగా సెంటర్ ఎత్తి వేస్తామని అకాల వర్షాలు పడ్డా రైతులు ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు.వాహనాల కొరత, హమాలీల కొరత వల్ల అక్కడక్కడ కొంత ఇబ్బంది ఏర్పడిందని అయినప్పటికీ రైతుకు ఎటువంటి నష్టం కలుగనీయమని నరేందర్ రెడ్డి అన్నారు.సుడా



చైర్మన్ వెంట పెంచాల లక్ష్మణ్ రావు,ఉప సర్పంచ్ హన్మంత రావు,సెంటర్ ఇంచార్జి అజయ్,అశోక్ రెడ్డి,కృష్ణా రెడ్డి,సాయిల్ల రాజు,శేఖర్ తదితరులు ఉన్నారు.

# బీసీ లందరూ రాజ్యాధికార లక్ష్యంగా పనిచేయాలి

## బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు దన్నోజి అరవింద చారి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 28 ( ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ జిల్లాలో బిజినపల్లి మండలం వట్టెం గ్రామంలో అబ్బ కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ ఉపాధ్యక్షుడిగా అబ్బ కరుణాకర్ ను , జిల్లా జనరల్ సెక్రెటరీ మహిళా విభాగం అబ్బ శిరీషను, బిజినపల్లి మండలం అధ్యక్షులు సంద,రమేష్ ముదిరాజ్ ను వీరిని కండువాలతో ఆహ్వానించినియామకపత్రాలుఅందచేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన మన బీసీల జనాభా శాత ఫలాలు అందకుండా కొన్ని సామాజిక వర్గాల కు చెందినవారు మాత్రమే రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా కానీ, ఉద్యోగాలలో ఇలా ఏ రంగాలలో చూసుకున్న కలిసికట్టుగా మనము లేకపోవడం వలన వాటిని సాధించుకోలేకపోతున్నాము అన్నారు. అందులో భాగంగానే కమిటీలు విస్తృతంగా వేసి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా పోరాటాలు చేయాలని, అదేవిధంగా ఓటు చైతన్యం చేస్తూ రాజ్యాధికారం సాధించుకునే దిశవైపు పని చేయాలని వారు అన్నారు. ఈ



సమావేశంలో బిసి పొలిటికల్ జేఏసీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీవిద్య సితారాల మాట్లాడుతూ మహిళలకు జనాభా ప్రాతిపదికన తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ, విద్య ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. . ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు రేణుక, అబ్బా కరుణాకర్ ముదిరాజ్, అబ్బా శిరీష కరుణాకర్, కుమ్మరి శ్రీశైలం, చాకలి వెంకటయ్య, లవ, రమేష్, రామచంద్రయ్య, మల్లేష్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# స్తోమత కలిగిన వారు ముస్లిం ఖుర్బానీ కచ్చితంగా ఇవ్వాలి

## ఈద్ ఉన్ ఆజాలో మౌలానా హాలీం హఫీజ్ షాకీర్ సిద్ధిక్


నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజా దర్బార్)స్తోమత కలిగిన ప్రతి ఒక్క ముస్లిం ఖుర్బానీ ఖచ్చితంగా ఇవ్వాలని జామియా నిజామీయా కు చెందిన ఈద్ ఉల్ అజ్హా లో మౌలానా ఆలీమ్ హాఫీజ్ షాకీర్ సిద్దిఖి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు నగల ఈద్గా వద్ద ఈద్ ఉల్ అజ్హా సందర్భంగా ఆయన ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. స్తోమత కలిగి ఉండి కూడా ఖుర్బానీ ఇవ్వకపోవడం ఇస్లాం ధర్మం అందించిన మార్గదర్శకాలకు విరుద్ధమన్నారు. సంపాదనతో భోగభాగ్యాలు అనుభవిస్తూ కుర్బానీ, జకాత్ వంటి ఇస్లాం చూపించిన మార్గదర్శకాల అమలుకు వచ్చేవరకు పేదలుగా సతమతమవడం తగదన్నారు. తమ వద్ద ఉన్న ఆస్తులు అనుభవిస్తున్న సమయంలోఇస్లాంచూపినమార్గదర్శకాలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు. తమ వద్ద ఉన్న స్థిర చర ఆస్తులు, బంగారం వెండి వంటి వస్తువులు అత్యవసర సమయంలో విక్రయించే అవకాశం లేని ఎడల కుర్బానీ జకాత్ ఇచ్చే అంశం ముందుకు వస్తే ఆర్థిక ఇబ్బందులు అనే సాకుతో పాటించడం లేదని ఇది ఇస్లాం ధర్మంలో విరుద్ధమన్నారు. కుటుంబంలో సపాదించేవారు ఎంతమంది ఉంటే అందరిపై ఖుర్బానీ వాజిబ్ అంటే అది ఖచ్చితంఅన్నఅం శాన్నిమరువకూడదన్నారు.బక్రీద్ అంటేనే త్యాగాలకు ప్రతిక అని అయిన వివరించారు. అనంతరం మౌలానా హాఫీజ్ మహబూబ్ అలీ ఆధ్యాత్మిక సందేశం అందిస్తూ ఇస్లాం ధర్మం పవిత్రతను వివరించారు. ఇస్లాం ధర్మం చూపిన మార్గంలో అన్ని అంశాలను కులం కుశంగా అమలు చేసినప్పుడే అల్లా కృపకు పాత్రులు అవుతారన్నారు. జకాత్, కుర్బానీ వంటి అంశాల విషయంలో ముస్లింలు ఎప్పుడు వెనకడుగు వేయకూడదని సూచించారు.ఈద్ ఉల్ అజ్హా ప్రత్యేక నమాజు, ఖుద్బా



ను జామా మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హాక్ తనయులు మౌలానా హాఫిజ్ అన్వారుల్ హాక్ చదివించారు. ప్రత్యేక ప్రార్థనలు ప్రపంచ శాంతి, దేశం సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.వక్ఫ్ కాంప్లెక్స్ మేనేజింగ్ కమిటీ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ ముస్లింలకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తోపాటుఇతరప్రజాప్రతినిధులకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అధికారులు అనధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ఏర్పాట్లు చేసినందుకుగాను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇంకో వెయ్యి జన్మల వరకు మనం ఇటువంటి సుందర మానవ రూపంలో, సువర్ణ హస్తంతో జన్మించిన మనిషిని చూడలేమేమో

**- ఎందుకంటే అది మామూలు హస్తవాసి కాదు, ఆ చెయ్యి సువర్ణ హస్తం-ఏది మొదలు పెట్టినా అది శాశ్వతంగా వెలుగొందుతూనే ఉంటుంది-తెలుగు సినిమాకి శాశ్వత కీర్తిని తెచ్చిన హస్తవాసి ఆయనది-నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిమ్స్ స్థాపించిన హస్తవాసి ఆయనది.-తిరుమల తిరుపతి దేవస్థానం అన్నదానం మొదలుపెట్టిన హస్తవాసి అయినది-బర్డ్ హాస్పిటల్-టీటీడీ హాస్పటల్ లిస్థాపించిన వాస్త వాసి అయినది- మండల వ్యవస్థ స్థాపించిన హస్తవాసి అయనది-పేదలకు రేషన్ బియ్యం పక్కా ఇళ్లు, పింఛను, దేశంలోమొట్టమొదటి సారిగా మొదలుపెట్టిన హస్తవాసి అయినది- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్థాపించిన హస్తవాసి అయనది-బీసీ రిజర్వేషన్లు, మహిళ ఆస్తి హక్కు ఇచ్చిన హస్తవాసి అయనది**



సూర్యాపేట, ప్రజాదర్బార్ జిల్లా ప్రతినిధి. మే 28: వ్యవసాయ పరపతి విధానం, సింగిల్ విండో బ్యాంకులు స్థాపించిన హస్తవాసి అయనది. 50 ఏళ్ళు గా అప్రతిహసంగా టాప్ హీరోగా వెలుగుతున్న నందమూరి బాలకృష్ణకు నటనలో ఓనమాలు దిద్దిన హస్తవాసి ఆయనది. సురేష్ ప్రొడక్షన్స్, వైజయంతి మూవీస్ ఆ సువర్ణ హస్తంతో మొదలైనవే నేటికీ దేదీప్యమానంగా వెలుగుతూనే ఉన్నాయి కదా! దేశ రాజకీయ చరిత్ర పుటల్లో ఇంతమంది పిల్లలు మనుమలు మనుమరాళ్ళు ఉండి కూడా ఒక్క అవినీతి మరక అంటని వాస్తవాసి ఆయనిది. మీరు గమనించారా పైన చెప్పిన అన్నీ కూడా ఇప్పటికీ నెంబర్ వన్ స్థానంలో వెలుగుతూనే ఉన్నాయి. అర్థమైంది కదా ఆ సువర్ణ హస్తం ఎవరిదో!? ఆయనే తెలుగు జాతి ముద్దుబిడ్డ, తెలుగు తల్లి పెద్ద కొడుకు గౌరవనీయులు,,విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, పద్మశ్రీ, కీర్తిశేషులు డాక్టర్ నందమూరి తారక రామారావు గారిది. నందమూరి తారక రామారావు గారి ఘనకీర్తి అజరామరం, ఆచంద్రతారార్కం, చరిత్రాత్మకం. ఒక మనిషి గతించిన రెండో రోజు ఆ మనిషి జ్ఞాపకాలు మరచి పోతున్న ఈ రోజుల్లో నేలను విడిచి నింగికేగి, 30 ఏళ్ళు నిండినా ప్రతి రోజూ ప్రతి క్షణం తెలుగునాట ఇంటింట ఇలవేల్పు గా పూజింప బడుతున్న మరణం లేని ఆ దైవాంశ సంభూతునికి నమస్సుమాంజలి. మళ్లీ జన్మంటూ ఉంటే ఎన్టీఆర్ గానే మళ్లీ పుట్టాలని కోరు కుంటూ 103 వ పుట్టిన రోజు సందర్భం గా శ్రద్ధాంజలి ఘటిస్తూ.

Me /- Bathini Krishnamurthy journalist.
Prajadarbar Suryapet Jilla Pratinidhi. AWJA Jilla president SuryaPet.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడింది ఎన్టీఆర్ మాత్రమే
## టిడిపి మండల అధ్యక్షుడు బొగ్గవరపు వీరభద్రరావు

మేళ్లచెరువు: మే 28 (ప్రజా దర్బార్) మేళ్లచెరువు మండల కేంద్రంలోఎన్ టి ఆర్ 103వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. మండల అధ్యక్షుడు బొగ్గవరపు వీరభద్రరావు మాట్లాడుతూ తెలుగు నేలపై ఎందరో మహానుభావులు జన్మించారు. కానీ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పి, వారి గుండెల్లో దేవుడిగా కొలువైన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆయన కేవలం ఒక వ్యక్తి కాదు ఒక వ్యవస్థ, ఒక ప్రభంజనం అని అన్నారు. శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, వెంకటేశ్వరస్వామి అంటే ఇప్పటికీ తెలుగువారికి ఎన్టీఆర్ రూపమే గుర్తుకొస్తుందన్నారు. ఆయన పాత్రల్లోని గాంభీర్యం, డైలాగ్ డెలివరీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయని కేవలం దేవుడి పాత్రలే కాదు. రావణాసురుడు, దుర్యోధనుడు వంటి ప్రతి నాయక పాత్రలకు కూడా ఆయన తన నటనతో ఒక కొత్త గౌరవాన్ని తెచ్చారన్నారు . 60 ఏళ్ల వయసులో, ఎంతోమంది రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ 1982లో తెలుగుదేశంపార్టీని స్థాపించి. తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదంతో చైతన్య రథంపై ఆయన చేసిన పర్యటనలు ఒక చరిత్ర అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం జనతా వస్త్రాలు , పక్కా గృహాలు , పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించడం ఆస్తిలో మహిళలకు సమాన హక్కు ,మండల వ్యవస్థ ఏర్పాటుచేసి పరిపాలనను ప్రజల వద్దకు చేర్చిన ఘనుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. నటుడిగా మూడు వందలకు పైగా చిత్రాల్లో నటించి మెప్పించినా జననాయకుడిగా



కోట్లాది మంది గుండెల్లో స్థానం సంపాదించినా అది ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమైందన్నారు .ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినాతెలుగు భాష ఉన్నంతవరకు, తెలుగు సినిమా ఉన్నంతవరకు, తెలుగుజాతి ఉన్నంతవరకు అన్నగారు గా ఆయన మన హృదయాల్లో చిరంజీవిగానే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత త్రిపుర నేని కళ్యాణ్ చక్రవర్తి. బండారుపల్లి రామకృష్ణ. కందుల సురేష్. జోగుపర్తి అశోక్. రావిళ్ళ జనార్దన్ రావు. కందుల వెంకటేశ్వరరావు.త్రిపురనేని శ్రీకాంత్. గోపి. కమతం సత్యనారాయణ. వైకుంఠపు రాంబాబు కందుల రాజారావు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల అభిమానాన్ని చూరగోన్న మహావ్యక్తి నందమూరి తారక రామారావు

## నరసింహపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ

మునగాల, మే 28(ప్రజా దర్బార్) తెలుగు ప్రజలు అభిమానాన్ని చూరగొన్న మహావ్యక్తి నందమూరి తారక రామారావు అని నరసింహపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో సర్పంచ్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి గజమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, తరాలు మారిన తరగని అభిమానాన్ని చూరగొన్న మహనీయుడు, మహానుభావుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సినీ, రాజకీయ రంగంలో మకుటంలేని మహారాజు గా తెలుగు వారి ఖ్యాతిని దశ దిశల వ్యాపింప జేసిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రిగా ఎన్నికై తొలిసారి ప్రాంతీయ పార్టీ దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన వ్యక్తి ఆయన అని అన్నారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఢిల్లీ రాజకీయాలని శాసించిన రాజకీయ దురంధరుడని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించి రాజకీయ ఉపాధి కల్పించిన మహానేత అని అన్నారు. ప్రతి పేదవాడికి అండగా నిలిచి కూడు, గూడు, గుడ్డ



కల్పించిన రాజనీతిజ్ఞుడు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని నమ్మి ఎన్నో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఆద్యుడు అని అన్నారు. నేటితరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మ చిన్న వెంకన్న టీడిపి గ్రామశాఖ అధ్యక్షుడు కేశబోయిన నాగరాజు, బీజేపీ మండల ఉపాధ్యక్షులు వీరబోయిన వినోద్, ఎన్టీఆర్ అభిమానులు వీరాస్వామి. శ్రీను, వెంకన్న, వీరబాబు, పుల్లయ్య పిచ్చయ్య, నారయ్య, అంజయ్య, లింగయ్య, యాదగిరి, నరేష్, మురళి, లింగయ్య, రామస్వామి, పూర్ణయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధల మధ్య భానుడి భగభగలు

## మండుటెండల్లో నమాజ్ మస్జీద్ పెద్దల నిర్లక్ష్యంపై ముస్లిం సోదరుల తీవ్ర అసంతృప్తి

పరకాల ప్రజాదర్బార్ మే28: భగభగమండే ఎండలను సైతం లెక్కచేయకుండా దైవచింతనతో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ సందర్భంగా నమాజ్ చేశారు.అయితే,మస్జీద్ పెద్దలు మరియు స్థానిక పాలకవర్గం కనీస సదుపాయాలు కల్పించకపోవడంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఎండ తీవ్రతతో ఇబ్బందులు పైన కప్పు లేదు టెంట్లు అసలే లేవు నిప్పులు చెరిగే భానుడు కాలిపోతున్న నేల పెద్దల బాధ్యతారాహిత్యం ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటూ భక్తిని సాకుగా చూపడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఎండ తీవ్రత నుంచి రక్షణ కల్పించే పునరావాస ఏర్పాట్లు చేయడంలో కమిటీలు పూర్తిగా విఫలమయ్యాయి.కనీస సదుపాయాలు కల్పించలేక,"ఇక్కడ ఎండలో ఓపిక పడితే పరలోకంలో మంచి జరుగుతుంది"అంటూ మత పెద్దల ప్రతినిధులు చెప్పే మాటలపై నమాజీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తప్పుతున్న ఏకాగ్రత ప్రశాంతంగా,భక్తిశ్రద్ధలతో చేసుకోవాల్సిన నమాజ్ సమయాల్లో.. ముస్లిం సోదరుల దృష్టి అంతా ఎండ



వేడిమి,ఆరోగ్యం పైనే ఉంటోంది.దైవభక్తితో ఎంత ఓపికగా ఉన్నప్పటికీ,పెద్దల నిర్లక్ష్యం వల్ల ప్రాణాల మీదకు తెచ్చుకోవాలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# మేక పొట్టలో రెండు కిలోల ప్లాస్టిక్ తొలగింపు

కోదాడ,మే28(ప్రజాదర్బార్): రోజురోజుకీ విస్తరిస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు మూగజీవుల పొట్టల్లో మృత్యువుగా పేరుకుపోయి, పెంపకం దారులకు తీవ్ర మానసిక క్షోభను, ఆర్థిక నష్టాల్ని కలిగిస్తున్నాయి.హుజూర్నగర్ పట్టణం లో మేకలు పెంచుకుంటున్న ఉపేంద్రమ్మ తన మేక నెలరోజులుగా సరిగా మేతమేయక మధ్యమధ్యలో విపరీతమైన కడుపునొప్పితో బాధపడుతుంటే స్థానికంగా నొప్పులకు వైద్యం చేయించారు. ఫలితం లేక మెరుగైన వైద్యానికి గురువారం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకురాగా అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య శస్త్ర చికిత్స ద్వారా మేక పొట్టలోనుండి సుమారు మూడు కిలోలు ఉండచుట్టుకొని పోయిన ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. అనంతరం మాట్లాడుతూ జంతు యజమానులు తమ జీవాలను చెత్త దిబ్బలపై, పండ్ల బండ్ల వద్ద , హోటళ్ల వద్ద, ప్లాస్టిక్ కవర్లు ఉన్నచోట మేపరాదని



, ఆదమరచి వేల రూపాయల జీవాలను ప్లాస్టిక్ భూతానికి బలిచేసుకోవద్దని యజమానులకు సూచించారు. ఈ శస్త్ర చికిత్సలో సిబ్బంది రాజు, చంద్రకళ, సాగర్, రాజేష్ పాల్గొన్నారు

# కందాల కృష్ణ అందించిన వైద్య సేవలు మరువలేనివి: సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్;నడిగూడెం గ్రామంలో గత 30 సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుడిగా కందాల కృష్ణ అందించిన వైద్య సేవలు మరువలేనివని గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన స్వర్గీయ కందాల కృష్ణ దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ ఆయన అందించిన వైద్య సేవలు గ్రామస్తులు ఎప్పటికీ మర్చిపోరని, ఆయన మరణం గ్రామానికి తీరని లోటు అని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,గ్రామస్తులు వందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,కాసాని వెంకన్న, గులాం అహ్మద్,దున్న శ్రీకాంత్,గుండు మహేందర్ ప్రసాద్,కత్తి విజయ్, శ్రీరాముల శ్రీనివాస్,షేక్ మౌలానా,కాసాని శివకృష్ణ, ఏలుగూరి ఉపేందర్,



కన్నెబోయిన వెంకటేశ్వర్లు, భువనగిరి ఉపేందర్,షేక్ జలీల్,మేకల వీరబాబు,రఫీ, తంగెళ్ల లింగయ్య, గునుగుంట్ల వెంకటేశ్వర్లు, పల్లపు నాగేశ్వరరావు, మండలంలో పనిచేస్తున్న గ్రామీణ వైద్యులు,కోదాడ వైష్ణవి విద్యాసంస్థల ఉపాధ్యాయులు,కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఖండాంతర ఖ్యాతిగాంచిన గద్వాల చీరల చరిత్ర

ధరూర్, మే 28 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల ప్రాంతాని కి చెందిన "గద్వాల చీర" భారతీయ చేనేత సంప్రదాయంలో ప్రత్యేక స్థానం సంపాదించింది. కేవలం వస్త్రం మాత్రమే కాకుండా కళ, సంప్ర దాయం, సంస్కృతి,

నేతన్నల జీవనాధారంగా నిలిచిన ఈ చీరలు దేశవిదేశాల్లో ఖ్యాతి గడించాయి. చరిత్ర గద్వాల చీరల చరిత్ర దాదాపు 300 సంవత్సరాలకు పైబడింది. అప్పటి గద్వాల సంస్థాన పాలకులు, ముఖ్యంగా మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ చేనేత కళను విశేషంగా ప్రోత్సహిం చారు. పద్మశాలి, దేవాంగ, స్వకుల శాలి కుటుంబాలు తమ సంప్రదా య నైపుణ్యంతో ఈ చీరల కు ప్రాణం పోశాయి. మొదట రాజ కుటుంబాల కోసం నేసిన ఈ చీరలు తరువాత సామాన్యులకు చేరువయ్యాయి. ప్రత్యేకత గద్వాల చీర "కాటన్ బాడీ – సిల్క్ బోర్డర్" మేళవింపుతో ప్రసిద్ధి. పత్తి, పట్టును కలిపే "కుట్టు (జాయింట్ లాక్)" నైపుణ్యం అత్యంత క్లిష్టమై నది. స్వచ్ఛమైన వెండి, బంగారు జరీ పనితనం రాజసాన్ని ప్రతిబిం బిస్తుంది. "గద్వాల చీరను అగ్గిపె ట్టెలో మడిచిపెట్టొచ్చు" అనే మాట దీని తేలికదనానికి నిదర్శనం. దక్షి ణ భారత ఆలయ శిల్పకళ ప్రభా వం అంచులు, పల్లూ డిజైన్లలో కనిపిస్తుంది. గుర్తింపు భారత ప్రభుత్వం గద్వాల చీరలకు భౌగోళిక గుర్తింపు (జి ఐ ట్యాగ్) మంజూరు చేసింది. అమెరికా, సింగపూర్, దుబాయ్ వంటి దేశాల్లోని భారతీయులు కూడా వీటిని ఇష్టపడుతున్నారు. వివాహాలు, పండుగల్లో గద్వాల చీరకు ప్రత్యేక స్థానం ఉంది. నేతన్నల కష్టం ఒక చీర నేయ డానికి రోజుల నుండి నెలరోజుల వరకు పడుతుంది. అయితే ముడి సరుకుల ధరలు పెరగడం,

యం త్రాల చీరల పోటీ, మధ్య వర్తుల దోపిడీతో నేత కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి. ఆధునిక మార్పులు ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అను గుణంగా కొత్త డిజైన్లు, ఆధునిక రంగులు వచ్చినా,




సంప్రదాయ నేత కళను కాపాడేందుకు నేత న్నలు కృషి చేస్తున్నారు. ఆన్‌లైన్ మార్కెట్లతో గద్వాల చీరలు ప్రపం చవ్యాప్తంగా చేరువ య్యాయి. గద్వాల చీర తెలంగాణ సంస్కృతి ప్రతీక. చేనేత వస్త్రాలను ప్రోత్సహించి నేత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత. గద్వాల చీర కొనడం అంటే ఒక సంప్రదాయాన్ని నిలబెట్టడమే.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి పీనరై విజయన్ పై కేంద్ర దర్యాప్తు సంస్థ నిర్వహిస్తున్న దాడులను వెంటనే వెనక్కి తీసుకోవాలి: సీపీఎం

మిరుదొడ్డి, మే 28 (ప్రజా దర్బార్) కేరళ మాజీ ముఖ్యమంత్రి పీనరై విజయన్ పై కేంద్ర దర్యాప్తు సంస్థ నిర్వహిస్తున్న దాడులను వెంటనే వెనక్కి తీసుకోవాలని సీపీఎం పార్టీ దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన డిమాండ్ చేశారు. రాజకీయ కక్షసాధింపు, ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలకు పాల్పడుతూ ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉపయోగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. దుబ్బాక పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని నవీన మాట్లాడుతూ, దేశంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు ఈడీ, సీబీఐ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా మార్చి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందన్నారు. కేరళ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అందించిన నాయకుడిగా పేరు తెచ్చుకున్న పినరై



విజయన్‌పై ఆధారాలు లేకుండానే ఈడీ దాడులు నిర్వహించడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొంపల్లి భాస్కర్ ,సాజిత్, పుట్ట కృష్ణ, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు.

# మహిళ దారుణ హత్య.. కాళ్లు నరికి వెండి గొలుసుల అపహరణ

చేవెళ్ల, మే 27 (ప్రజాదర్బార్): ఒంటిపై ఉన్న ఆభరణాల కోసం ఓ మహిళను అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో కలకలం రేపింది.

మహిళ గొంతు కోసి హత్య చేయడమే కాకుండా, రెండు కాళ్లను చీలమండల వరకు నరికి 50 తు లాల బరువున్న వెండి కాలి గొలుసులను దుండగులు అపహరిం చారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల నుంచి శంకర్‌పల్లి వెళ్లే రోడ్డులో ఈర్లపల్లి గ్రామ శివారులోని సర్వే నెం.47 ప్రభుత్వ భూమిలో బుధవారం మహిళ మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. చేవెళ్ల ఏసీపీ కిషన్, డీసీపీ యోగేష్ గౌతమ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి క్లూస్ టీం, మృతురాలు చేవెళ్ల మండలం గొల్లపల్లి అనుబంధ గ్రామమైన ధర్మసాగర్‌కు చెందిన ఎరుకలి మైసమ్మ (48)గా గుర్తించారు. మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన ఆమె బుధవారం మృతదేహంగా కనిపించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.దుండగులు ముందుగా మహిళపై దాడి చేసి గొంతు కోసి హత్య చేసిన అనంతరం, కాళ్లను చీలమండల వరకు నరికి వెండి కాలి గొలుసులను ఎత్తుకెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# అంతర్వాహినికీ.. వందనం

## - ఆకట్టుకుంటున్న నవరత్నమాల హారతి. - కాశీపండితులచే స్వామికి కర్పూర హారతి







కాళేశ్వరం,మే28,ప్రజాదర్బార్: అంతర్వాహిని సరస్వతి పుష్కరాలతో కాళేశ్వరం సరికొత్త కాంతులీనుతోంది. భక్త జనం త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. శతాబ్దాలుగా సరస్వతి నదికి పుష్కరాలు జరుపుకునే ఆనవాయితీ కొనసాగుతున్నా అధికారికంగా మాత్రం అంత్య పుష్కరం నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ సరస్వతి అంత్య పుష్కరాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఘనంగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఉత్తరాదిన ఉన్న ప్రయాగరాజ్ వద్ద మాత్రమే పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రాదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కాళేశ్వరంలో మొదలుపెట్టింది. దీంతో దేశంలో రెండో చోట సరస్వతి నది పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రాదాయానికి కాళేశ్వరం త్రివేణి సంగమంలో శ్రీకారం చుట్టారు. కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాల్లో పవిత్ర పుణ్య స్నానాలు చేసేందుకు దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్నారు. పుష్కర స్నానాలకు రోజు రోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుంది. దీంతో కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం అంతా భక్తులతో కిక్కిరిసిపోతోంది. వేకువ జాము నుండి మొదలు రాత్రి వరకూ నదీ తీరం సరికొత్త శోభను సంతరించుకుంది. ఓ వైపున కుటుంబ సభ్యులతో కలిసి పుణ్య స్నానాలు, మరో వైపున త్రివేణి సంగమానికి చీరె, సారె సమర్పించడం, నీటి పక్కన సైకత లింగాలకు పూజలు, వేద పండితుల మంత్రోచ్చారణలతో కాళేశ్వరం అంతా ఆధ్యాత్మికత శోభ ఉట్టిపడుతోంది. నది తీరంలో పూర్వీకులను స్మరించుకుంటూ పితృ తర్పణాలు చేసేందుకు భక్తులు మొగ్గు చూపుతున్నారు. సాధారణంగా తమ కుంటుంబ సభ్యులు చనిపోయిన రోజున అమశ్రాద్ధం నిర్వహించే తంతు కొనసాగిస్తుంటారు, కానీ పుష్కర నది తీరంలో తీర్థవిధి నిర్వహించుకునేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటుంది భారతీయ సాంప్రాదాయం. ఏటా తమ కుటుంబ సభ్యులకు తిథి కార్యం చేసినప్పుడు మూడు తరాలను తమ గోత్రీకులతో పాటు, చనిపోయిన బంధువులు, స్నేహితులను కూడా స్మరిస్తూ వారి పేరిట పిండ ప్రధానం చేయడం అత్యంత శ్రేయస్కరంగా భావిస్తుంటారు. ఇలాంటి ప్రతి అంశానికి ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి, సాంప్రాదాయలను పాటించేందుకు త్రివేణి సంగమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తుతున్నారు. మే 21వ తేదీన ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాలు జూన్ 1వ తేదీతో సరస్వతి అంత్య పుష్కరాల 12 రోజుల కార్యక్రమం ముగియనున్నందున 8వ రోజున కాళేశ్వరానికి భక్తుల సంఖ్య మరింత ఎక్కువగా పెరిగింది. ఇకపోతే సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరంలో అత్యంత హైలెట్ గా నిలుస్తోంది త్రివేణి సంగమంలో నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి, హారతి కార్యక్రమం నిర్వహించేందుకు కాశీ నుండి పండితులను రప్పించారు. ప్రతి రోజు రాత్రి త్రివేణి సంగమ తీరాన విద్యుత్తు వెలుగుల మధ్య నిర్వహిస్తున్న హారతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రతి రోజు జరిగే సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. ఈ హారతి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించలేని భక్తులు ఇంటి నుండే టీవీలు ద్వారా, సెల్ ఫోన్స్ ద్వారా ప్రత్యక్షంగా తిలకించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రతి రోజు ప్రముఖులతో పాటు సాధారణ భక్తులు కూడా హారతిని వీక్షించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ప్రతి రోజు రాత్రి 45 నిమిషాలకు పైగా నిర్వహించే హారతి కార్యక్రమాన్ని వీక్షించి హారతి అనంతరం స్వస్థలాలకు తిరుగు ప్రయాణం అవుతున్నారంటే హారతి కార్యక్రమానికి ఎంతో ఆదరణ లభిస్తోంది. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషముగా ఆకట్టుకుంటున్నాయి. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో కాశీ నుండి విచ్చేసిన పండితులచే స్వామివారికి కర్పూర హారతి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీ పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి కర్పూర గౌర హారతి అంటూ సమర్పించగా, ఆలయ ప్రాంగణం భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ హారతి కార్యక్రమం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. మంగళ వాయిద్యాల మధ్య జరిగిన ఈ పూజా కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతూ పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం పొందారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, శ్రద్ధతో కూడిన క్యూలైన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు వంటి అన్ని సదుపాయాలను ఆలయ అధికారులు సమర్థవంతంగా కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ భక్తులు క్రమశిక్షణతో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని సూచించారు. భక్తులు శాంతి భద్రతలను పాటిస్తూ పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వర క్షేత్రం ఆధ్యాత్మిక వైభవం మరింత వెలుగొందిందని, భక్తులలో భక్తి భావం మరింత పెంపొందిందని అధికారులు పేర్కొన్నారు. అనంతరం అర్చకులు ఫణీంద్ర శర్మ కాశీ పండితులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## బొజ్జ శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం



నాగారం ప్రజాదర్బార్: (మే 28)మండల పరిధిలోని పస్తాల గ్రామంలో ఇటీవల మృతి చెందిన బొజ్జ శ్రీనివాస్ చిత్రపటానికి పస్తాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఐదువేల రూపాయలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. బొజ్జ శ్రీనివాస్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసగాని అంజయ్య, మల్యాల అశోక్, వడ్లకొండ రాములు, ఉపసర్పంచ్ బొజ్జ అశోక్, స్వామి,కండె శేఖర్,బీ ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్‌పై వ్యాఖ్యలు ఖండించిన జనసేన నేతలు.



ప్రజాదర్బార్ హుజుర్నగర్ మే28: ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ పట్టణంలో జనసేన పార్టీ నాయకులు గాజనబోయిన సైదులు యాదవ్, ఎస్కే హాసన్ మియా ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పాశం యాదగిరి, బక్క జడ్సన్‌లు పవన్ కళ్యాణ్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ నాగేశ్వరరావు కూడా పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోఈదురు గాలులకు భారీ నష్టం




మేళచెరువు: మే 28 (ప్రజా దర్బార్) మేళ్లచెరువు మండల కేంద్రంలో గురువారం సంభవించిన ఈదురు గాలులు వర్షానికి కొంతమేర ఆస్తి నష్టంసంభవించింది. హుజూర్నగర్ రోడ్డు లోని పెట్రోల్ బంకు వద్ద ఉన్న చౌదరి భోజన హోటల్ పైకప్పు మొత్తం పైకి ఎగిరిపోయి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి తాకి ఆగింది. అక్కడ ప్రజలు ఎవరో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. తనకు దాదాపు రెండు లక్షల రూపాయల మేర నష్టం సంభవించిందని హోటల్ యజమాని చౌదరి తెలిపారు.

## తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడిగా కురిమిద్ద శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం,ప్రజాదర్బార్ మే 28: తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడిగా కురిమిద్ద శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు హైదరాబాద్‌లో మే 25,26 తేదీల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో నిర్వహించబడ్డాయి. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ప్రతినిధులు,కళాకారులు,సాంస్కృతిక కార్యకర్తల సమక్షంలో ఎన్నిక ఏకగ్రీవంగా జరగడంతో సభలో హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా కురిమిద్ద శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజానాట్యమండలి ప్రజా చైతన్యం,ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. గ్రామీణ కళారూపాల పరిరక్షణ,యువ కళాకారుల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని పేర్కొన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కె. శ్రీనివాస్ కు సీపిఐ నారాయణపురం మండల కమ్యూనిస్టు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు




## రైతు అన్నకు భరోసా నింపిన

# ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ

సిద్దిపేట మే 28 (ప్రజాదర్బార్) : ఇటీవలే కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడవడం, లారీల కొరత ఏర్పడటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో సిద్దిపేట నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ రైతులకు అండగా నిలిచారు. రైతులకు లారీల కొరత ఉందని తెలుసుకున్న వెంటనే స్వయంగా హైవేపైకి వెళ్లి అక్కడ వెళ్తున్న లారీలను ఆపి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సకాలంలో చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పూజల గోపికృష్ణ మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు అవసరమైన లారీలు,



రవాణా సౌకర్యాలు, కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. రైతు కష్టానికి తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి సర్పంచ్ బాలయ్య, చిన్నకోడూర్ వైస్ చైర్మన్ వంశీ, నగునూర్ వైస్ చైర్మన్ సాదుల పవన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ అజ్మత్. కనకయ్య. సిద్దయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్, అరవింద్, సాజిద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల నర్సంపల్లిని

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నాం

### -- సర్పంచ్ దుబాషి లక్ష్మీ

దౌల్తాబాద్, మే 28 (ప్రజా దర్బార్ ) దౌల్తాబాద్ మండల పరిధిలోని చెట్ల నర్సంపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని గ్రామ సర్పంచ్ దుబాషి లక్ష్మీ తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తూ సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. గ్రామంలోని పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా 13 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం సంతోషకరమని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం త్వరలో ప్రారంభం కానుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా రూ.10 లక్షల వ్యయంతో ప్రాథమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం





పూర్తి చేశామని చెప్పారు. అంతేకాకుండా మరో రూ.15 లక్షల నిధులతో అదనపు సీసీ రోడ్డు నిర్మాణం అత్యవసరంగా అవసరమైందని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని అన్నారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామ రైతుల కోసం తన స్వంత నిధులతో రెండు చెరువులు, ఒక కుంటలో రంగనాయక్ సాగర్ కాలువ నీటిని నింపించినట్లు తెలిపారు. దీంతో భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు సాగునీటి ఇబ్బందులు తగ్గాయని చెప్పారు. రైతుల సంక్షేమమే గ్రామాభివృద్ధికి మూలమని ఆమె అభిప్రాయపడ్డారు. గ్రామ పాఠశాల భవనంతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయానికి రంగులు వేయించి అందంగా తీర్చిదిద్దామని తెలిపారు. చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అంగన్వాడీ భవన నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం అత్యవసరమని సర్పంచ్ దుబాషి లక్ష్మీ తెలిపారు. ప్రభుత్వం సహకరిస్తే చెట్ల నర్సంపల్లిని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా నిలబెడతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా: మంత్రి సీతక్క



మంగపేట, మే 28(ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందన్నారు. బాల్య వివాహాలు చేయరాదని, చట్టబద్ధమైన వయస్సు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు జరిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర స్నానమాచరించి.. స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

కాళేశ్వరం,మే28,ప్రజాదర్బార్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలలో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి గురువారం పుష్కర స్నానం ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. వారిని దేవాలయ చైర్మన్ మోహన శర్మ స్వామి వారి శేషవస్త్రాలతో సన్మానించి ప్రసాదాలు అందజేయగా, అర్చకులు వేద పండితులు ఆశీర్వచనం చేశారు.



# నేరాల నిరోధం, ప్రజల కు భరోసా కల్పించడానికి పోలీస్ పటిష్ట చర్యలు




ప్రజాదర్బార్, సూర్యాపేట ప్రతినిది: అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడం, నేరాలు నిరోధించడం, ప్రజలకు మెరుగైన భద్రత కల్పించి భరోసా కల్పించడం, బక్రీద్ పండగ సందర్భంగా పశువులు, గోవుల అక్రమ రవాణాను నిరోధించడం లక్ష్యంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 26 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏకకాలంలో 23 ప్రత్యేక ప్రాంతాల్లో, 9 చెక్ పోస్ట్ లలో పోలీస్ నాఖాభంది, కట్టడి ముట్టడి చేసి తనిఖీలు నిర్వహించడం జరిగినది, అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు ల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రం ఖమ్మం రోడ్ లో అమ్మ గార్డెన్ వద్ద నాఖాభంది కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ లు పరిశీలించి ప్రయాణికులు ప్రయాణిస్తున్న బస్సులో తనిఖీలు చేసి ప్రయాణికులతో మాట్లాడారు, భద్రత రక్షణ అంశాల పట్ల రోడ్డుపై ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఐఎఎస్ గారు మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏకకాలంలో 26 పోలీస్ స్టేషన్ల పరిధిలో 23 ప్రత్యేక ప్రాంతాలలో 9 అంతర్రాష్ట్ర అంతర్ జిల్లా చెక్పోస్టులో ఏకకాలంలో తనిఖీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ తనిఖీల ద్వారా తప్పులు చేసే వారికి భయం ఏర్పడుతుందని సామాన్య ప్రజానీకానికి ధైర్యం, భరోసా కలుగుతుందని తెలిపారు. పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన భద్రత రక్షణ కల్పిస్తుందని అన్నారు. ఈ తనిఖీల ద్వారా అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలను నిరోధించవచ్చని దొంగతనాలు నేరాలను అరికట్టవచ్చని అన్నారు. సమస్యలు ఉంటే ప్రజలు డయల్ 100 కు ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఈ తనిఖీల ద్వారా వాహనదారుల్లో అప్రమత్తత పెరుగుతుందని రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఈ చర్యలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసులు ప్రజల ఇంటి వద్దకే వచ్చి ఫిర్యాదులు స్వీకరించి ఇంటి వద్ద నుండి కేసులు నమోదు చేస్తున్నారని ప్రజలు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ తనిఖీల వల్ల ప్రజల్లో భరోసా కలుగుతుందని తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రక్షణ భద్రత కల్పించి అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణా, నేరాలు నిరోధించడం, బక్రీద్ పండగ సందర్భంగా పశువులు గోవుల అక్రమ రవాణాను నిరోధించడం లక్ష్యంగా జిల్లాలోకి వచ్చి పోయే అన్ని మార్గాలలో ఏకకాలంలో 23 ప్రత్యేక ప్రాంతాల్లో, 9 చెక్ పోసస్ట లలో క్షుణ్ణంగా తనిఖీలు చేయడం జరిగినది అన్నారు. ప్రజలకు మెరుగైన భద్రత, రక్షణ కల్పించడం, విజిబుల్ పోలీసింగ్, ఎఫెక్టివ్ పోలీసింగ్ నిర్వహించడం జరిగినది అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, అంతరాష్ట్ర నేరస్తుల కదలికలు, గంజాయి రవాణా, పశువుల అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ను ఈ తనిఖీల ద్వారా అరికట్టవచ్చని అన్నారు. ఈ తనిఖీల ద్వారా ప్రజల్లో భరోసా ఏర్పడుతుందని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ అనుక్షణం ప్రజల రక్షణలో పనిచేస్తుందని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని అన్నారు సమస్యలు ఉంటే నేరుగా పోలీసులను సంప్రదించవచ్చని లేదా డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు.సూర్యాపేట పట్టణం అమ్మ గార్డెన్ వద్ద జరిగిన తనిఖీలలో డిఎస్పీ నరసింహ చారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్, జానయ్య, పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పట్టణ ఎస్ఐలు శివతేజ వెంకన్న పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రేణుక మాత అమ్మవారి సన్నిధిలో ఉచిత త్రాగునీరు ప్రారంభించిన దేవాలయ కమిటీ



దుబ్బాక, మే 28 (ప్రజా దర్బార్) సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో ఉన్న శ్రీ రేణుక మాత అమ్మవారి సన్నిధిలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ఉచిత మంచినీటి కూల్ ఫ్రిడ్జ్ ను దాతల సహాయంతో ప్రారంభించడం జరిగింది, మిడిదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన మాలే చంద్రకళ ఆంజనేయులు గారి జ్ఞాపకార్థం తమ కుమారులు మాలే రాజేశం,రమేష్ దేవాలయానికి కానుకను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారిని కొలుచుకుంటే కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా దర్శనమిస్తూ అనుకున్న కోరికలను ప్రసాదిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.. ఆ అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ముందుకు వెళ్తున్నామని ఆశాబావం వ్యక్తం చేశారు.. శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేసి అమ్మవారి చిత్రపటాన్ని బహుమానంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ చైర్మన్ ఎల్పుల మహేష్, క్యాషియర్ కొంద్ర యాదగిరి, ప్రధాన కార్యదర్శి నిమ్మ సంజీవరెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఎన్ టీవీ స్టాప్ రిపోర్టర్ శ్రీనివాస్, సంగారెడ్డి నియోజకవర్గం ఆర్ టి వి రిపోర్టర్ బాలాజీ, మద్ది బాలకిషన్, బ్రహ్మం, పరికి రమేష్ గౌడ్ దేవాలయ వాచ్మెన్ కనకయ్య, ఎలక్ట్రిషన్ గూడెపు రవి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతోపాటు ఉన్నత విద్యా అవకాశాలను కల్పించేందుకు డిగ్రీ కళాశాల కృషి

## తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బొలగాని రాములు.



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (కొమ్మనబోయిన యాకయ్య) మే 28 (తొర్రూరు) (ప్రజాదర్బార్): తొర్రూరు ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యమైన విద్యతో పాటు ఉన్నత విద్యావకాశాలను అందించేందుకు కట్టుబడి పనిచేస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బొలగాని రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దోస్త్ ప్రవేశ ప్రక్రియలో విద్యార్థులు తప్పనిసరిగా నమోదు చేసుకొని తమ ఉన్నత విద్యను కొనసాగించాలని ఆయన సూచించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు కల్పించేందుకు కళాశాల ప్రత్యేక చర్యలు చేపట్టిందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలపై విశ్వాసం ఉంచి ఎక్కువ సంఖ్యలో ప్రవేశాలు పొందాలని కోరారు. దోస్త్ నమోదు ప్రక్రియలో భాగంగా కళాశాల అధ్యాపక బృందం సీసీఈ వెబ్ పోర్టల్ ద్వారా విద్యార్థులకు ఫోన్ కాల్స్ చేస్తూ, వారు నమోదు చేసుకున్నారా లేదా అనే వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నమోదు కాని విద్యార్థులను గుర్తించి తదుపరి దశలో ప్రత్యేక ఫాలోఅప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల సమన్వయంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. సునీల్ అధ్యాపకులతో కలిసి విద్యార్థులకు అవసరమైన మార్గదర్శనం అందిస్తూ, ప్రవేశాల పెంపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# మిల్లర్ల దోపిడీపై అధికారుల మౌనం ఎందుకు..?

# -- విజిలెన్స్ విచారణ జరపాలి..!

## కవ్వ వేణుగోపాల్ రెడ్డి భారతీయ కిసాన్ సంఘ్ హుస్నాబాద్ డివిజన్ ఇంచార్జ్.




హుస్నాబాద్, మే 28 (ప్రజాదర్బార్) క్వింటాలకు ఐదు కిలోల తరుగు, ప్రతి ట్రాక్టర్‌కు ఐదు బస్తాల కటింగ్, ఏ గ్రేడ్ వడ్లను బి గ్రేడ్‌గా చూపిస్తూ రైతులను మోసం చేస్తున్న మిల్లర్లపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకొని సంబంధిత మిల్లులను అధికారులు సీజ్ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ హుస్నాబాద్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు నిజంగా న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, వెంటనే మిల్లర్లపై విజిలెన్స్ విచారణ జరిపించాలని, అలాగే గ్రామాల వారీగా ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో రైతులకు జరిగిన అన్యాయంపై రెవెన్యూ శాఖ, గ్రామ కార్యదర్శుల ద్వారా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మిల్లర్ల ముందు నష్టపోయిన రైతులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాటి నుంచి మిల్లర్ల దోపిడీని అరికట్టాలని, రైతులకు అన్యాయం జరుగుతోందని పలుమార్లు రెవెన్యూ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ముఖ్యంగా హుస్నాబాద్ ప్రాంతంలో ఏ గ్రేడ్ వడ్లను బి గ్రేడ్‌గా మార్చి రైతులను తీవ్రంగా నష్టపరిచారని అన్నారు. మిల్లర్ల యజమానులు వడ్లను దించుకునే ముందు బస్తాల కటింగ్ పేరుతో అక్రమ వసూళ్లు చేశారని, అలాగే మిల్లుల్లో ఉన్న వే బ్రిడ్జ్‌ల వద్ద ప్రతి ట్రాక్టర్‌కు రూ.100 చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. జిల్లా అధికారులు ఈ దోపిడీపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రైతులు పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు మిల్లర్లపై చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో ఎంతమంది రైతులకు అన్యాయం జరిగిందో వివరాలు సేకరించి, మిల్లర్లు ఒక్కో రైతు వద్ద నుండి ఎన్ని బస్తాలు తరుగు పేరుతో తీసుకున్నారో నివేదిక తెప్పించుకోని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకునేలా జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

## -ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన.ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజా దర్బార్): గద్వాల జిల్లా కేంద్రంలోని బక్రీద్ పండుగ సందర్భంగా గోనుపాడు గ్రామంలో, గద్వాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులు ఈద్ ముభారక్ బక్రీద్ పండుగ శుభా కాంక్షలు తెలియ జేశారు.ఎమ్మెల్యే ఈద్గా వద్ద మైనార్టీ సోదరులకు అలై బలై ఆలింగనాలు చేసుకొని బక్రీద్ పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయకులు కార్యకర్తలు ఇంటికి వెళ్లి బక్రీద్ సందర్భంగా వారు ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ.ముస్లిం సోదరీ సోదరీమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం శుభాకాంక్షలు తెలిపారు. దైవా జ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అంది స్తుందని అన్నారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.అల్లా ఆశీస్సులతో గద్వాల నియోజక వర్గం ప్రజలు, రైతులకు, సకా లంలో వర్షాలు కురిసే, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అల్లాను కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి శిబిరంలో 112 మందికి కంటి పరీక్షలు 50 మందికి కంటి ఆపరేషన్లు



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గురువారం నాడు పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు.ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 112 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 50 మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. రోగులకు శిబిరం లో ప్రత్యేక కంటి పరీక్షలునిర్వహించిపలుసూచనలు,మందులు అందజేశారు. ప్రతి ఒక్కరు జీవితకాలము కంటిచూపును కలిగి ఉండుటకు నిత్య భోజనంలో విటమిన్ ఏ కూడిన క్యారెట్, ఆకుకూరలు,చేపలు, ఆహార పదార్థాలు అధిక మొత్తంలో తినాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుకుమార్ రెడ్డి,సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్నదాతకు అడుగడుగునా కష్టాలే

## -అకాల వర్షంతో రైతుకు అపార నష్టం.. -రైసుమిల్లర్ల దోపిడీపై చర్యలు శూన్యం..-ప్రభుత్వ తీరుపై మాజీఎమ్మెల్యే మనోహరరెడ్డి ధ్వజం..



జిల్లాప్రతినిధి పెద్దపల్లి, మే28(ప్రజాదర్బార్): కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్నదాతకు అడుగడుగునా అన్యాయమే జరుగుతోందని పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌ను గురువారం సందర్శించి మొక్కజొన్న, వరిధాన్యం కుప్పలపై నెలరోజులుగా పడిగాపులు కాస్తున్న రైతులతో మాట్లాడారు. అనంతరం దాసరి మాట్లాడుతూ, రైతులు తమ పంటను మార్కెట్‌కు తీసుకొచ్చి నెల గడుస్తున్నా ఇప్పటివరకు కేవలం 50శాతం మాత్రమే తూకాలు వేశారని, మిగతా సగం మార్కెట్లోనే మూలుగుతోందని మండిపడ్డారు. అకాల వర్షానికి మొక్కజొన్నలు తడిసిపోయి వాసన వస్తున్నాయని, వరిధాన్యం కుప్పకింద తడిసి మొలకెత్తే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు సమయంలో యూరియా, మందు బస్తాలు ఇవ్వకుండా, పెట్టుబడి సహాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తీరా పంట చేతికొచ్చాక సంచులు, సుతిలి కూడా రైతే కొనుక్కునే దీన పరిస్థితి తెచ్చిందని, బస్తాలు కూడా రైతులే నింపుకోవాల్సి రావడం అత్యంత దారుణమన్నారు. చేతగాని తనంతో రోజుల తరబడి కాంటాలు ఆలస్యం చేస్తూ రైతులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. మార్కెట్లో చిరిగిన బస్తాలు ఇచ్చి, ఒక్కో బస్తాలో 35నుండి 39కిలోలు మాత్రమే తూకం వేస్తూ మిల్లర్లు దయాదాక్షిణ్యాలపై రైతులను వదిలేశారని దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. నిబంధనల ప్రకారం బస్తాకు 40కిలోల 600గ్రాములు తూకం వేయాల్సి ఉండగా, కొన్నిచోట్ల 41కిలోల 600గ్రాములు తూకం వేస్తూ, తరుగు పేరిట మళ్లీ కిలోకు పైగా అదనంగా గుంజుకుంటూ క్వింటాలుకు 5నుండి 6కిలోల వరకు రైతుకు నష్టం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లర్లు తమ ట్రక్ షీట్లలో కూడా మార్పులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. మార్కెట్ యార్డ్‌కు వచ్చిన మొక్కజొన్న, వరి ధాన్యాన్ని ఎలాంటి కాలయాపన చేయకుండా వెంటనే వేగవంతంగా కొనుగోలు చేయాలని దాసరి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, కౌన్సిలర్ వెన్నం రవీందర్ సుజాత, ఉప సర్పంచ్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు సలేంద్ర రాములుయాదవ్, తీగల సదయ్య, ముత్యాల రాజయ్య, అంజయ్య, పెంచల శ్రీధర్, కారుపాక సంపత్, సరేష్ బాబు, స్వామి, ధర్మపురి, వైద్య శ్రీనివాస్, వేణుగోపాల్, బొడ్డుపల్లి రమేష్, పల్లె మధు, జుబేర్, కుక్క మనోజ్, తదితరులు పాల్గొన్నారు..

# డయాలసిస్ కేంద్రంపై తప్పుడు ప్రచారం : పేషెంట్ల ఆగ్రహం

## “డబ్బులు అడిగిన సందర్భమే లేదు.. సేవలు సంతృప్తికరంగా ఉన్నాయి”



మర్రిగూడ, మే 28 :ప్రజాదర్బార్ మర్రిగూడ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని డయాలసిస్ కేంద్రంపై ఇటీవల వెలువడిన ఆరోపణలను అక్కడ చికిత్స పొందుతున్న పేషెంట్లు పూర్తిగా ఖండించారు. ప్రజా దర్బార్ ప్రతినిధి డయాలసిస్ చేయించుకుంటున్న 32 మంది పేషెంట్ల కాంటాక్ట్ నంబర్లు తీసుకొని ఫోన్ ద్వారా మాట్లాడగా, “మేమెప్పుడూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు” అని స్పష్టం చేసినట్లు తెలిపారు. పేషెంట్లు మాట్లాడుతూ, “ఇక్కడ డయాలసిస్ సర్వీస్ చాలా అద్భుతంగా ఉంది. ప్రభుత్వ ఆస్పత్రిలో ఇంత మంచి సౌకర్యాలు అందుతాయని అనుకోలేదు. సిబ్బంది కూడా ఎంతో బాధ్యతగా సేవలు అందిస్తున్నారు” అని పేర్కొన్నారు.‘ అని వారు తెలిపారు.అలాగే, “ఎవరు స్వచ్ఛందంగా డబ్బులు ఇవ్వాలని ప్రయత్నించినా కూడా సిబ్బంది తీసుకోవడం లేదు. మొదటి రోజు నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు” అని పేషెంట్లు వెల్లడించారు.డయాలసిస్ కేంద్ర సిబ్బంది మాట్లాడుతూ, కొందరు కావాలనే అసత్య ప్రచారం చేస్తూ కేంద్ర ప్రతిష్టను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిజంగా ఎవరైనా బాధితులు ఉంటే ఆధారాలతో ముందుకు రావాలని సూచించారు.ఈ విషయంపై ఆస్పత్రి సూపరింటెండెంట్ స్పందిస్తూ, ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వివోఏలు చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



పినపాక, మే 28, ప్రజాదర్బార్: పినపాక మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఐకెపి వివోఏలు చేస్తున్న దీక్షలకు పినపాక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు ఐకెపి వివోఏల దీక్షలకు మద్దతు తెలిపినట్లు బిఆర్ఎస్ నాయకులు సతీష్ రెడ్డి తెలిపారు. అనంతరం మండు టెండను సైతం లెక్కచేయకుండా దీక్షలు కొనసాగిస్తున్న ఐకెపి వివోఏలకు చల్లని మజ్జిగను అందజేశారు

## త్యాగానికి ప్రతీక బక్రీద్ వేడుక, మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మే, 28,ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ వేడుక త్యాగానికి ప్రతిరూపమని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. గురువారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ లోని ఈద్గా లో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన(నమాజ్) లో జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగ రోజున ముస్లింలు పేదలకు దానం చేయడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ సర్వ మతాలకు నిలయమన్నారు. కుల మతాలకు అతీతంగా వేడుకలు నిర్వహించుకుని మతసామరస్యాన్ని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రషీద్. మహమూద్. హాజీ. అన్వర్. యాసీన్. జాంగిర్. చాంద్ పాషా.. సత్తిరెడ్డి జనగామ శ్రీధర్. సాయిల్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు

## కుల మతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలి



నిజాంసాగర్ (జుక్కల్) మే 28, ప్రజాదర్బార్: ప్రజలంతా కులమతాలక తీతంగా సోదర భావంతో మెలగాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శామప్ప పటేల్ అన్నారు.గురువారం పెద్ద కొడప్ గల్ మండలంలోని కాటే పల్లి గ్రామంలో బక్రీద్ పండుగ పురస్కరించుకొని ముస్లిం సోదరులను కాంగ్రెస్ పార్టీ నాయకులు కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం భక్తికి ప్రతీక బక్రీద్ అని పేర్కొన్నారు.ఇస్లాం మతంలో బక్రీద్ అత్యంత పవిత్రమైన పర్వదినం మన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శామప్ప పటేల్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు చాంద్ పాషా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొగులాగౌడ్,నాయకులు కల్లూరి పండరి, చిప్ప మోహన్,సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో ఘనంగా బక్రీద్ పర్వదిన ప్రార్థనలు



నందిగామ మే 28 (ప్రజాదర్బార్):- రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో ఘనంగా బక్రీద్ పర్వదిన ప్రార్థనలు నిర్వహించారు మైనార్టీలు. ఈ వేడుకలో సర్పంచ్ కొమ్ము కృష్ణ, మండల అధ్యక్షుడు దే పల్లె కుమార్ గౌడ్ పాల్గొని మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ త్యాగం, ప్రేమ, సోదరభావ సందేశాన్ని చాటే ఈ పవిత్ర బక్రీదు పర్వదినం మీ జీవితంలో ఆనందం, శాంతి, ఆరోగ్యం నింపాలని మీరు మీ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో బక్రీదు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శివగళ్ళ సురేష్, మైనార్టీ నేతలు అబ్దుల్ గని, రహమత్ అలీ, ఇతరులు తడకల జంగయ్య, నందిగామ మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

# మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు నేరెళ్ళ శ్రవణ్ కుమార్ రెడ్డి మృతికి ఘన నివాళి

### - మల్యాల బీజేపీ కార్యాలయంలో సంతాప సభ- పార్టీకి, కుటుంబానికి తీరని లోటు: మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

మల్యాల/మే,28 (ప్రజా దర్బార్ ) బీజేపీ మాజీ మల్యాల మండల అధ్యక్షుడు నేరెళ్ళ శ్రవణ్ కుమార్ రెడ్డి అకాల మరణం పట్ల మల్యాల మండల బీజేపీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రస్తుత మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో శ్రవణ్ కుమార్ రెడ్డి సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కాంక్షిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.?ఈ సంతాప సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సుద్దాల దేవయ్య మాట్లాడుతూ.. శ్రవణ్ కుమార్ రెడ్డి అకాల మరణం బీజేపీ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. సమాజ సేవలో, రాజకీయాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కొనియాడారు. వారి కుటుంబానికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్తూ, తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.?ఈ నివాళి కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, సర్పంచులు సంకుర్తి తిరుపతి, గడ్డం నడిపి మల్లేశం, వకలభరణం




మౌర్య, మండల ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ గంగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు పొనగంటి గౌతమ్,మహిళా మోర్చా అధ్యక్షురాలు అవుదుర్తి రమ, నాయకులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, కటకం లక్ష్మణ్,. గుండేటి గంగారం, జనగాం రాములు, జవ్వాజి రాజకుమార్, నక్క ఆనందం, నీలం రవి, సంఘ శంకర్, షేర్ల పరుశురాం, గంగిశెట్టి రాజేశం, బండారి రాజు, జిల్లాల రమేష్‌లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రవణ్ కుమార్ రెడ్డికి అశ్రునయనాలతో వీడ్కోలు పలికారు.

# రజకుల ఆత్మగౌరవంపై ఎమ్మెల్యే పేరుతో దాడి

### -స్వార్థ కులరాజకీయ ప్రయత్నాలు మానుకోవాలి..

### -మన రజకసంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి రమేష్

జిల్లాప్రతినిధి పెద్దపల్లి, మే28(ప్రజాదర్బార్): జిల్లా కేంద్రంలో రజకుల భూమి వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును కీర్తిస్తూ విజ్జన్ననగర్ బోర్డును ఏర్పాటు చేయడం యావత్ రజక సమాజాన్ని అవమానించడమేనని మన రజకసంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డుపల్లి రమేష్ అన్నారు. తెలంగాణ పోరాట యోధురాలు, వీర వనిత చిట్యాల ఐలమ్మ పేరు పెట్టాల్సింది పోయి, రాజకీయ నాయకుల పేర్లతో బోర్డులు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రజకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, కొందరు చోటమోటా నేతలు తమ స్వలాభాల కోసం రజక కులాన్ని మంటగలిపే విధంగా దృశ్చర్యాలకు పాల్పడుతున్నారని రమేష్ మండిపడ్డారు. ఎమ్మెల్యే మెప్పుకోసం కాంగ్రెస్ ముసుగులో ఉన్న రజకసంఘం నాయకుడు, తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం రజక జాతిని వాడుకోవడం సిగ్గుచేటని బొడ్డుపల్లి రమేష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భజన చేయాలనుకుంటే ఇతర మార్గాలను ఎన్నుకోవచ్చునని, కానీ రజకజాతి పేరును వాడుకునే హక్కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో రజకులకు 100ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, దోబీ ఘాట్ నిర్మిస్తామని గొప్పలు చెప్పిన ఎమ్మెల్యే, అధికారంలోకి వచ్చాక రజకులను పట్టించుకున్న దాఖలాలు లేవని రమేష్ ఆరోపించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, ఇప్పుడు రజకుల భూమిపై బోర్డులు వేస్తూ రాజకీయ డ్రామాలు చేయడం మానుకోవాలని ఆగ్రహించారు. పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహరరెడ్డి రజక సంఘం నిర్వహించే




బోనాల జాతరలకు వెండి కిరీటాలు, ఆభరణాలు సమర్పించడం ద్వారా ఆయన సంఘం పట్ల తన భక్తిని, గౌరవాన్ని చాటుకున్నాని, పేద రజకులకు పుస్తె-మట్టెలు అందించడం, బియ్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం వంటి సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మపై గౌరవంతో, ఆమె విగ్రహ ఏర్పాటు చేశారని, నిలువెత్తు విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు కూడా ఆయన సుముఖంగా ఉన్నట్లు రమేష్ వివరించారు. రజక సమాజాన్ని తక్కువ అంచనా వేసి, కబలించాలని చూస్తే ఊరుకునేది లేదని, ఎమ్మెల్యే పేరుతో ఉన్న అనధికారిక బోర్డులను వెంటనే తొలగించి, వీర వనిత చిట్యాల ఐలమ్మ పేరుతో నామకరణం చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, రజక సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్త ఆందోళనలు ఉధృతం చేస్తామని ఓ పత్రిక ప్రకటనలో హెచ్చరించారు.

## అసత్యపు ఆరోపణలు మానుకో కంది శ్రీనివాస్ రెడ్డి.. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగేష్..



ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 28: ఆదిలాబాద్ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇప్పటికైనా ప్రజా నాయకుని పై ఈ అసత్యపు ఆరోపణలు మానుకోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగేష్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాంధీ శ్రీనివాస్ రెడ్డి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంది శ్రీనివాస్ రెడ్డి తుగ్లక్‌లా మాట్లాడుతున్నారని విమర్శించారు. శిఖండి రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న ఇద్దరూ ఒకే విధమైన రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కోఆప్షన్ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ముందే తెలుసుకుని కాంగ్రెస్--బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. ఆదిలాబాద్ యువత కోసం నీ కంపెనీలు ఆదిలాబాద్‌లో పెట్టి యువతకు ఉపాధి కల్పించాలి. కానీ వీసాల దందా ఆరోపణలతో వార్తల్లో నిలిచిన నువ్వు, ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ రాజకీయాలు చేయడం సరైంది కాదన్నారు. ఆదిలాబాద్ పట్టణానికి టూరిస్ట్‌లా వచ్చి వెళ్లే నువ్వు, అభివృద్ధికి అడ్డుకట్టలా మారావని ప్రజలు భావిస్తున్నారు. నీ కాంగ్రెస్ మంత్రులే నిన్ను పూర్తిగా నమ్మడం లేదు, నీ పార్టీ నాయకులకే నీపై విశ్వాసం లేదంటే అది నీ వ్యక్తిత్వాన్ని చూపిస్తోందనీ ఎద్దేవ చేశారు. బీజేపీలో ఉన్నప్పుడు “నా చావు బీజేపీతోనే” అన్న నువ్వు, ఇప్పుడు పూర్తిగా భిన్నంగా మాట్లాడటం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనం అని మాట మారుస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూసినా ఆదిలాబాద్ ప్రజలు అన్నీ గమనిస్తున్నారనీ అన్నారు. ప్రజలు నిజాయితీగా పనిచేసే నాయకుడినే నమ్ముతారనీ, మాటలు మార్చే నాయకులను కాదన్నారు.ఈ సమావేశంలో నాయకులు జోగు రవి,గంట జీవన్, దినేష్ మాటోలియా,విలాస్ హనుమాన్లు, నరేష్ శ్రీకాంత్ సాయి,సతీష్,సూర్య . తదితరులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించినసీఐ ఆకునూరు మహేందర్

హసన్ పర్తి ప్రజాదర్బార్ మే 28 :రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా, పారదర్శకంగా సత్వరంగా.. ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలని హసన్ పర్తి సీఐ ఆకునూరి మహేందర్ సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మండలం సిద్దాపూర్ అర్వపల్లిలో ఐకెపి నిర్వహిస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను సీఐ సందర్శించి, పరిశీలించారు.ఈసందర్భంగా సీఐ రైతులు, సిబ్బందిని కలిసి మృదువైన ప్రక్రియ, సమయానుకూల చెల్లింపులు,నాణ్యత తనిఖీలు, రైతుల సంక్షేమం కోసం మద్దతు వ్యవస్థల గురించి చర్చించారు. రైతుల సమస్యలను విని, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా సాగేలా అవసరమైన నిర్దేశాలు సూచించారు. మేరకు సీఐ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే పక్రియలో ఎలాంటి సమస్యలు రాకుండా, దళారుల ప్రమేయం



లేకుండా చూడాలని కోరారు.సిబ్బంది శ్రద్ధతో బాధ్యతాయుతంగా పని చేయాలని సీఐ తెలిపారు.

## ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి



మద్దూర్ మండల్ మే 28 ప్రజాధర్బార్మద్దూరు,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ ఉపసంఘం ( సిసిఈపి) 14 రకాల ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ( యంఎస్పి) 2026-27 సం. నకు పెంచడానికి నిర్ణయం తీసుకుంది. 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి రాకపూర్వం స్వామినాథన్ కమిటీ సిఫారసులను అనుసరించి సమగ్ర వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల ప్రాతిపదికన కనీస మద్దతు ధరలను నిర్ణయిస్తామని కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది. కానీ ఏనాడు ఆ ఊసుకే పోలేదు. దేశ రైతాంగం యావత్తు రోడ్డుపైకెక్కి ఆందోళనకు పూనుకున్నా కేంద్ర ప్రభుత్వం మౌనం వహిస్తూ వస్తున్నది. విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగుమందులు, కూలీల వేతనాలు, డీజిల్, విద్యుత్తు, సాగునీరు మొదలైన ఉత్పత్తి కారకాల ధరలు ఆకాశానికి అంటుతున్నా వీటిని పరిగణలోకి తీసుకోకుండా యంఎసిపి ఎ2ంఎఫ్ఎల్ ప్రకారం నిర్ణయించారు. ఇది సాధారణంగా సి2 కంటే సుమారు 30% తక్కువ. అయినా ప్రభుత్వం తనను తాను సమర్థించుకోవడం సిగ్గుచేటు. ఈ కార్యక్రమంలో లాలప్ప వెంకట్ హనుమతు నస్రీముల్ ,జిల్లా నాయకులు శ్రీహరి నరేష్, నాయకులు అంజి పాల్గొన్నారు,

## ఎస్ ఐ ని సన్మానించిన ముస్లిం సోదరులు



మద్దూరు మండల్ మే 28 ప్రజాధర్బార్ మద్దూరు,ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు మద్దూర్ ఎస్సై శ్రీనివాసులు, కలిసిన ముస్లిం సోదరులు మరియు హబీబా రియాజ్, కో ఆప్షన్ మెంబర్ వారిని ఆత్మీయంగా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సేవా భావం, మానవత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ సమాజంలో సౌభ్రాతృత్వాన్ని, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తుందని హబీబా రియాజ్, కో ఆప్షన్ మెంబర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్య వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ప్రతి కుటుంబంలో ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నిండాలని, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు హబీబా రియాజ్, కో ఆప్షన్ మెంబర్ తెలిపారు తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని హబీబా రియాజ్, కో ఆప్షన్ మెంబర్ పేర్కొన్నారు.

## రైతులకు జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

నడికూడ ప్రజాదర్బార్ మే 28 : రైతులకు రాబోయే వానాకాలం -2026 కి సంబంధించి పచ్చిరొట్ట సాగుకు అవసరమైన జీలుగ విత్తనాలు నడికూడ మండలం నార్లాపూర్ గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో అందుబాటులో కలవనీ నడికూడా వ్యవసాయ మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ తెలిపారు.ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 150.30 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నవనీ అన్నారు. 30 కిలోల జీలుగ విత్తన సంచి ధర రూ.4,905 కాగా, ప్రభుత్వము అందిస్తున్న 50 శాతం సబ్సిడీతో రైతులు చెల్లించాల్సిన ధర రూ. 2,452.50 మాత్రమేనని తెలిపారు.ఒక 30 కిలోల సంచి రెండున్నర ఎకరాల సాగుకు సరిపోతుందని పేర్కొన్నారు. జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టాదార్ పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తీసుకొని రావాలని తెలిపారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు.. జిల్లా కలెక్టర్ రాజర్షి షా..

ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 28: త్యాగానికి, భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులందరికీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా హృదయపూర్వక పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దైవప్రేమ, త్యాగనిరతి, కరుణ, మానవతా విలువలను చాటిచెప్పే గొప్ప పండుగ బక్రీద్ అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ పండుగ ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుతూ, జగమంతా శాంతి, కరుణ, సోదరభావంతో నిండిపోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.



# ధాన్యం నిల్వలు వెంటనే గోదాములకు తరలించాలి

## రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి:జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి మే28(ప్రజా దర్బార్): జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను గడువులోగా పూర్తి చేసి, నిల్వలను వెంటనే గోదాములకు తరలించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. గురువారం కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు అర్లీ కె శ్రీ ఆంజనేయ స్వామి రైస్ మిల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు తీరును, నిల్వల పరిస్థితిని, రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారో, ఇంకా ఎంత కొనుగోలు చేయాల్సి ఉందో అధికారులను అడిగి తెలుసుకు న్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేపడతామని రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యపు సంచులను ఎప్పటికప్పుడు గోదాములకు, రైస్ మిల్లులకు తరలించేందుకు తగినన్ని లారీలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లారీల కొరత కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యాన్ని తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం అర్లీ కె శ్రీ ఆంజనేయ స్వామి రైస్ మిల్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. రైస్ మిల్లుల సామర్థ్యం, ఇప్పటివరకు దిగుమతి అయిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే వాహనాలు నిలిచిపోకుండా వెంట వెంటనే అన్‌లోడింగ్ పూర్తి చేసి తిరిగి కేంద్రాలకు పంపించాలని సూచించారు. అవసరమైతే అదనపు హమాలీలను నియమించుకోవాలని మిల్లుల నిర్వాహకులకు తెలిపారు. అలాగే మిల్లుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కేంద్రంలో ఉన్న రైతులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి, మొక్కజొన్న, జొన్న పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా పనిచేసి గడువులోగా కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం కల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గడువులోగా నిల్వలను గోదాములకు తరలించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ధాన్యం మెట్రిక్ టన్నుల వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పెంచికల్‌పాడు గ్రామంలో ఐదెకరాల ప్రభుత్వ స్థలం ఉందని గ్రామస్తులు, స్థానిక సర్పంచ్ తెలియజేయడంతో అక్కడ గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, కుంటాల తహసిల్దార్ కమల్ సింగ్, ఎంపీడీవో అల్లాడి వనజ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర దర్యాప్తు సంస్థలు

# బిజెపి జేబు సంస్థలా?

### - కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ పై ఈడీ దాడులను ఖండించండి- రాజకీయ దురుద్దేశంతోనే ఈడీ దాడులు-సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

ప్రజాదర్బార్, కరీంనగర్ : కేంద్ర దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించకుండా బిజెపి మోడీ ప్రభుత్వం తమ జేబు సంస్థలుగా వాడుకుంటూ ప్రతిపక్ష నాయకులపై దాడులు కొనసాగిస్తుందని, అందులో భాగంగానే కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ ఇంటిపై బుధవారం ఈడి దాడులు చేయించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆరోపించారు. గురువారం రోజున సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ ఇంటిపై ఈడి దాడులను ఖండిస్తూ, సిపిఎం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గీతాభవన్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో, ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ ప్రత్యర్థులను వేటాడిందుకు కేంద్ర ఏజెన్సీలను బిజెపి తమ సొంత జేబు సంస్థలుగా వాడుకుంటుందన్నారు. కేంద్ర అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఈడి, ఐటీ, ఎలక్షన్ కమిషన్ను బిజెపి దుర్వినియోగం చేస్తూ, ప్రశ్నించే గొంతులను అణచివేస్తుందన్నారు. అంబానీ, ఆదాని ఇళ్లల్లో, ఆఫీసుల్లో సోదాలు చేస్తే వేలకోట్ల రూపాయల అవినీతి, అక్రమ సొమ్ము దొరకదా అని ప్రశ్నించారు. మనీ లాండరింగ్ అంటూ నిరాధార ఆరోపణలతో విజయన్ ఇంటిపై ఇన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడి) దాడులు చేసిందన్నారు. దేశంలో ప్రశ్నించే వ్యక్తులే టార్గెట్ గా బిజెపి పాలన కొనసాగుతుందన్నారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి సిపిఎం నేతలపై ఒక్క కేసు కూడా లేదని, సిపిఎం విలువలతో కూడిన పార్టీ అన్నారు. కార్పొరేట్ సంస్థల నుంచి ఇతర పార్టీల మాదిరిగా ఎన్నికల బాండ్లు సేకరించలేదన్నారు. 2017-21 మధ్యకాలంలో ఒక ప్రైవేటు మైనింగ్ కంపెనీ నుండి విజయన్ కుమార్తెకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్ సంస్థకు అక్రమంగా రూపాయలు 1. 72 కోట్లు నగదు బదిలీ చేశారని అభియోగం చేశారని, ఈ ఆరోపణలను అప్పట్లోనే విజయన్ కుమార్తె వీణా ఖండించారని గుర్తు చేశారు. మొన్నటి ఎన్నికల్లో విజయన్ పై ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలు చేస్తూ ప్రచారస్త్రంగా వాడుకొని ఎన్నికల్లో లబ్ధి పొందాలని గుర్తు చేశారు. ఈ కేసులో విజయన్ కు ఎలాంటి ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు లేవని న్యాయస్థానాలు సైతం తేల్చి చెప్పాయన్నారు. అయినా సిపిఎం శ్రేణులను భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా తాజాగా ఈ దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. ఇదంతా ఒక పథకం ప్రకారం పెద్ద కుట్రకు పాల్పడ్డారన్నారు. రాజకీయ ప్రత్యర్థులను వేటాడేందుకు కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించే బిజెపి పాసిస్ట్ పద్ధతిలోకి రాష్ట్రంలోని




యూ డి ఎఫ్ ప్రభుత్వం కూడా చేరుతుందన్నారు. బిజెపి,కాంగ్రెస్ మధ్య అపవిత్ర కూటమికి నిదర్శమని ఆరోపించారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష నాయకులను, ప్రశ్నించే గొంతులను, తుద ముట్టించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి వాడుకుంటూ, దుర్వినియోగం చేస్తుందన్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విషయంలో కూడా ఇలానే జరిగిందన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా లాంటి మేధావులను సైతం అకారణంగా సంవత్సరాల తరబడి జైల్లో బంధించిన చరిత్ర బిజెపిదే అన్నారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్న బిజెపి, బలమైన ప్రత్యర్థి పార్టీల నాయకులను టార్గెట్గా చేసి దర్యాప్తు సంస్థలను ఉసిగొలుపుతుందన్నారు. ప్రత్యర్థి పార్టీల నాయకులుగా ఉన్నప్పుడు వారిపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి, దాడులు చేయించి, భయపెట్టి బిజెపిలో చేర్చుకున్న తర్వాత విచారణలు ఆగిపోయాయని గుర్తు చేశారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సురేందు అధికారి, అధికారి అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ శర్మ ఈకోవాకే చెందిన వారన్నారు. అత్యంత అవినీతిపరులు బిజెపి పార్టీలోనే ఉన్నారన్నారు. ఈడీలకు, బేడీలకు, మోడీలకు భయపడే పార్టీ సిపిఎం కాదని, ఉడుత ఊపులకు బెదిరేది లేదని, స్వాతంత్ర పోరాటంలో ఆనాడు బ్రిటిష్ వారిని ఎదిరించిన చరిత్ర కమ్యూనిస్టు నాయకులదన్నారు. ప్రజలను సమీకరించి రాజకీయ, న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, ఎడ్ల రమేష్, జిల్లా నాయకులు తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్, రాయికంటి శ్రీనివాస్, పుల్లెల మల్లయ్య, మాతంగి శంకర్, రత్నం సురేష్, సందేశ్, రాకేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# రవి ఆగ్రిమార్ట్ ఫెర్టిలైజర్ షాపును

# ప్రారంభించిన భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, మే 28 ప్రజాదర్బార్ న్యూస్ కూసుమంచి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన తాల్లూరి రవి, కూసుమంచి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన “రవి అగ్రిమార్ట్ ఫెర్టిలైజర్ షాప్” ను గౌరవనీయులు, కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ శ్రీ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచే విధంగా నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ప్రోప్రైటర్ తాల్లూరి రవి మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ మాట్లాడుతూ...రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పత్తులను నాణ్యతతో అందించే కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో మరింత పెరగాలని ఆకాంక్షించారు. రైతులకు అందుబాటు



ధరల్లో ఎరువులు, విత్తనాలు అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బి.వెంకటరెడ్డి, జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్ , మాజీ ఎంపీపీ గోపాలరావు, మాజీ సర్పంచ్ చాట్ల, బారి వీరభద్రం,నెల్లూరి శేషగిరిరావు, ఐ. వెంకన్న,నాగిరెడ్డి రమేష్ రెడ్డి, సేట్రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను గౌరవించాల్సిన బాధ్యత మనందరిదీ



మిర్యాలగూడ,మే28(ప్రజాదర్బార్)ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులందరినీ గౌరవించి సన్మానించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ తొలి దశ,మలిదశ ఉద్యమకారుడు, జేఏసీ నాయకులు,ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడి రాజు అన్నారు. గురువారం స్థానిక బీసీ భవన్ లో జరిగిన ఉద్యమకారుల సమావేశానికి జేఏసీ నాయకులు,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేత మాలోత్ దశరథ్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ సబ్బండ వర్గాల సామూహిక ఉద్యమాలతోనే తెలంగాణ సాధించబడిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని ఆంధ్ర పాలక పక్షాన్ని దిక్కరించారని పేర్కొన్నారు. ఉద్యమం మరింత ఉధృతం కావడంతో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు తెలంగాణను ప్రకటించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన నాయకులను గుర్తించి గౌరవించి సన్మానించుకుంటే ఉద్యమకారులు ఆనందపడతారన్నారు. ఇప్పటివరకు ఉద్యమకారులను సన్మానించిన వారు ఎవరూ లేరని తెలంగాణ ఉద్యమకారు ఫోరం ఆధ్వర్యంలో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు సన్మానించాలని నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. నిజమైన నికర్సైన ఉద్యమకారులను గుర్తించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి,ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి దిరావత్ లింగ నాయక్, టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి కుమార్, నాయక్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగోండి మురళి యాదవ్,బీసీ జేఏసీ కోకన్వీనర్ దాసరాజు జయరాజు, ఆర్టీసీ జేఏసీ నాయకులు ఇక్బాల్, జేఏసీ నాయకులు కొండారపు నాగేశ్వరరావు, నీలకంఠ నాయక్, కళాకారుడు కిరణ్, కోల సైదులు,నాయుడు, 1969 ఉద్యమ నాయకులు చీదర్ల సత్యనారాయణ,కిష్టయ్య, లింగయ్య , గంధం సైదులు,చిలుకూరి శ్యామ్,షోయబ్,నాగరాజు, మధుసూదన్,రాజ్ కుమార్ సినీ టీవీ నటుడు ఎంవిఆర్ రెడ్డి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

శాయంపేట ప్రజాదర్బార్ మే 28 :శాయంపేట మండలం శాయంపేట గ్రామంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం గ్రామంలోని ఈద్గాహ్ వద్ద ప్రత్యేక నమాజులు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని అల్లాహ్‌కు ప్రార్థనలు చేశారు. దేశంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. నమాజుల అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు కొత్త దుస్తుల్లో సందడి చేయగా, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇళ్ల వద్ద ప్రత్యేక వంటకాలు తయారు చేసి బంధుమిత్రులతో కలిసి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, సేవాభావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో ప్రేమ, సహనం, సోదరభావం




పెంపొందించాలని సూచించారు. పేదలకు ఆహారం, పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు

# వర్షాలకు తడిసిన ధాన్యం

# తరలింపు వేగవంతం:జిల్లా కలెక్టర్

వికారాబాద్ జిల్లాప్రతినిధి, మే28(ప్రజాదర్బార్) యాసంగి 2025-26 సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా మరియు మిల్లులకు తరలింపు ప్రక్రియను జిల్లా యంత్రాంగం వేగవంతంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కురిసిన అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల పరిధిలో సుమారు 3000 వేల బ్యాగులు, 120 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు సమాచారం అందడంతో జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్, పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ధాన్యం తరలింపుపై ప్రత్యేక చర్యలులి తడిసిన ధాన్యం రైతులకు నష్టం కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి అత్యవసరంగా పారా బైయిల్డ్ మిల్లులకు తరలింపు చర్యలు చేపట్టామన్నారు. నిన్న ఒక్క రోజే సుమారు 120 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సమీపంలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు విజయవంతంగా తరలించారు. ఎక్కడైతే వర్షపు నీటితో తడిసిన ధాన్యాన్ని సంచుల్లో నింపి మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పిపిసి సెంటర్ పరిగి మండలం సుల్తాన్ పూర్,గ్రామం, పి పి సి సెంటర్ బాలం పేట్ గ్రామం, దౌల్తాబాద్ మండలం, పి పి సి సెంటర్ మేకవనం పల్లి గ్రామం, మోమిన్ పేట్ మండలం, పిపిసి సెంటర్ ముజాయిద్ పూర్ గ్రామం కుల్క చెర్ల మండలం ల లో నిల్వ చేసిన వరి ధాన్యం వర్షాల కారణంగా పూర్తిగా తడిసిపోవడంతో అధికారులు వెంటనే స్పందించి పరిశీలించిపారా




బాయిల్డ్ మిల్లులకు తరలించడం జరిగిందన్నారు. రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ధాన్యాన్ని సురక్షితంగా తరలించి ఎంఎస్పీ చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు మరియు ఎంఎస్పీ చెల్లింపుల ప్రక్రియలను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు.

# బాల్యం నుంచి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధన పై

# అవగాహన అవసరం:ఎం వి ఐ విద్యాధర రెడ్డి..

ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 28: బాల్యం నుంచే విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు, రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక చావర అకాడమీ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన “ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్”ను సమ్మర్ క్యాంప్‌లో పాల్గొంటున్న విద్యార్థులు గత రెండు రోజులుగా సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంవీఐ విద్యాధర రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతా నియమాలను అలవరుచుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాధాన్యత, జీబ్రా క్రాసింగ్ వినియోగం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం వంటి ప్రాథమిక అంశాలను విద్యార్థులు ప్రాక్టికల్‌గా తెలుసుకునేందుకు ఈ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. విద్యాశాఖ సెక్టోరల్ అధికారి ఉప్కం తిరుపతి మాట్లాడుతూ, పుస్తక పరమైన జ్ఞానంతో పాటు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందిస్తాయని అన్నారు. సమ్మర్




క్యాంప్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్శన కార్యక్రమంలో చావర అకాడమీ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, రవాణా శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక



# రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాంలి

**-యాదాద్రి జిల్లాలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మంత్రులు**
**-ధాన్యం కొనుగోళ్ల వేగవంతంపై అధికారులకు ఆదేశాలు**
**-ప్రతిపక్షాల విమర్శలు రాజకీయాల కోసమేనని మంత్రుల వ్యాఖ్యలు**





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మే 28:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు.అనంతరం రామాజిపేట ప్రభుత్వ గోదాములను సందర్శించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తనిఖీ చేశారు.తదుపరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాత విధానాలతో ముందుకు సాగుతోందన్నారు. మంత్రులు,ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు.చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కే కొనుగోలు చేస్తున్నామని చెప్పారు.రబీ ,యాసంగి సీజన్‌లో రాష్ట్రంలో భారీగా వరి దిగుబడి నమోదైందని ,ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.10,097 కోట్లకు పైగా జమ చేసినట్లు వెల్లడించారు.దేశంలోని 29 రాష్ట్రాల్లో అత్యధిక వరి ఉత్పత్తి తెలంగాణలోనే నమోదైందని,ధాన్యం కొనుగోళ్లలో కూడా రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పీ ప్రకటించడం తప్ప రాష్ట్రాలకు సరైన సహకారం అందించడం లేదని విమర్శించారు.అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.16,470 కోట్లు వెచ్చించి రైతులకు మద్దతుగా నిలిచిందన్నారు.కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత వాస్తవమేనని,గతంలో బెంగాల్,బీహార్ రాష్ట్రాల నుంచి కార్మికులు వచ్చేవారని,ప్రస్తుతం అక్కడ ఎన్నికల కారణంగా కొంత ఇబ్బంది ఏర్పడిందన్నారు.అయినప్పటికీ కొనుగోళు వేగవంతం చేసేందుకు ఇసుక లారీలు సహా అందుబాటులో ఉన్న అన్ని వాహనాలను వినియోగించాలని అధికారులకు సూచించారు.రుతుపవనాలు ప్రారంభం కాకముందే ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశించారు .అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటాడుతూ ప్రతిపక్షాలు రైతుల పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు.గతంలో రైతులకు సంకెళ్లు వేసిన వారే ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.కళ్లాల్లో ఫోటోలకు పోజులు ఇచ్చినంత మాత్రాన ప్రజలు నమ్మరని,రైతుల పక్షాన నిజంగా పని




చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.ఈ ఏడాది ఊహించిన దానికంటే ఎక్కువ ధాన్యం ఉత్పత్తి కావడంతో ప్రభుత్వం విస్తృత స్థాయిలో కొనుగోళ్లు నిర్వహిస్తోందన్నారు.రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయకుండా ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.తదుపరి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.ధాన్యం రవాణా,నిల్వలు,చెల్లింపుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ లు బీర్ల ఐలయ్య,వేముల వీరేశం,ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మందుల సామేలు,పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,కలెక్టర్ అనురాగ్ జయంతి,అదనపు కలెక్టర్ లు భాస్కర్ రావు, వెంకారెడ్డి,ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్, ఆర్డీఓలు కృష్ణా రెడ్డి,శేఖర్ రెడ్డి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ,జిల్లా పౌర సరఫరాల అధికారి రోజా రాణి,జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి,మండల తహసిల్దార్ లు, ఎంపిఓ లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



**మిర్యాలగూడ, మే 28 ప్రజాదర్బార్:-** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మిర్యాలగూడ మండల పరిధిలోని కిష్టాపురం గ్రామ శివారులో ఉన్న స్థలాన్ని జిల్లా కలెక్టర్ బీ. చంద్ర శేఖర్ గురువారం మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నియోజకవర్గనికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ప్రతిపదన చేసిందని అందులో భాగంగా స్థల పరిశీలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో ఒకే చోట సుమారు 2600 మంది విద్యార్థులు విద్యనభ్యసించే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. విశాలమైన మైదానం, తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, డైనింగ్ హాల్ తదితర సౌకర్యాల కల్పనకి అనువైన స్థలం ఉండాలని చెప్పారు.కార్యక్రమంలో మిర్యాలగూడ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



**తుర్కపల్లి,ప్రజాదర్బార్ మే 28:**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు.ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గొట్టే వెంకమ్మ దశదిన కర్మ సందర్భంగా ఈ సహాయం అందించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు.ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.కుటుంబ సభ్యులకు ఆర్థిక,నైతిక భరోసా కల్పించడమే లక్ష్యంగా సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్,గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్,వార్డు సభ్యుడు నవీన్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు వేరు వేరు క్యాన్సర్లకు అత్యాధునిక రేడియేషన్ చికిత్స

**మిర్యాలగూడ, మే 28 ప్రజా దర్బార్:-**ఒకేసారి రెండు వేర్వేరు క్యాన్సర్లతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి అత్యాధునిక రేడియేషన్ సాంకేతికతతో శస్త్ర చికిత్సలు చేసి ప్రాణాలు నిలపడమే గాక, క్యాన్సర్ ను పూర్తిగా అరికట్ట కలిగారు మలక్ పేట్ యశోద వైద్యుబృందం ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణురాలు డాక్టర్ నివాలిక రాజమోని, ఆంకాలాజిస్ట్ డాక్టర్ ఎల్ రోహిత్ రెడ్డిల బృందం.గురువారం క్యాన్సర్ పై అవగాహన సదస్సు లో వారు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్), ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడిన 64 ఏళ్ల మహిళకు అత్యాధునిక ప్రెసిషన్ రేడియేషన్ థెరపీ మల్టీడిసిప్లినరీ క్యాన్సర్ కేర్ ద్వారా విజయవంతంగా చికిత్స అందించామన్నారు. . చికిత్స పూర్తై రెండేళ్లు గడిచిన తరువాత నిర్వహించిన తాజా పి ఈ టి -సి టి స్కాన్‌లో ఎటువంటి క్యాన్సర్ ఆనవాళ్లుకనిపించకపోవడం,రోగి పూర్తిగా కోలుకోవడం తో ఇది అత్యంత విశేషమైన వైద్య విజయం గా వైద్యులు వెల్లడించారు. డాక్టర్ నివాలికా మాట్లాడుతూ సదరు మహిళ మొదటగా పీవీ బ్లీడింగ్ సమస్యతో వైద్యులను సంప్రదించగా గర్భాశయముఖద్వారంలో స్క్వామస్ సెల్ కార్సినోమా నిర్ధారణ అయ్యింది.తదుపరి నిర్వహించిన పి ఈ టి -సిటి స్కాన్‌లో ఊహించని విధంగా ఎడమ ఊపిరితిత్తి దిగువ భాగంలో మరో అనుమా నాస్పద గడ్డతో పాటు లింఫ్ నోడ్ ఇన్వాల్వ్‌మెంట్ కూడా బయటపడి క్యాన్సర్ అని నిర్ధారితమైందన్నారు.ఈ కేసును వైద్యులు అత్యంత అరుదైన 'సింక్రోనస్ డ్యూయల్ ప్రైమరీ క్యాన్సర్స్' కేసుగా గుర్తించారు. రోగికి రెండు క్యాన్సర్లకూ ఒకేసారి సమగ్ర మల్టీ-మోడాలిటీ చికిత్స అందించామన్నారు. ప్రెసిషన్ రేడియేషన్ థెరరేడియేషన్‌తో పాటు సమాం తరంగా కీమోథెరపీ,ఊపిరితిత్తుల క్యాన్సర్ నియంత్రణ కోసం దీర్ఘకాలిక లక్ష్యిత చికిత్సగా గెఫిటినిబ్ మాత్రలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక ఇమేజ్-గైడెడ్ రేడియేషన్ టెక్నాలజీ ద్వారా వైద్యులు అధిక మోతాదులో రేడియేషన్‌ను కచ్చితంగా క్యాన్సర్ ప్రాంతాలకు మాత్రమే అందిస్తూ, చుట్టుపక్కల ఆరోగ్యకర అవయవాలను రక్షించగలిగామన్నారుఒకేసారి రెండుక్యాన్సర్లకు తీవ్రమైన చికిత్స అందించి అద్భుతమైన ఫలితాలు సాధించామన్నారు. ప్రస్తుతం చికిత్స పూర్తై రెండేళ్లు గడిచినా ఆమె పూర్తిగా ఆరోగ్యంగా, ఎటువంటి క్యాన్సర్ లక్షణాలు లేకుండా ఉ




న్నారన్నారు. యశోదఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర లు మాట్లాడుతూ ఇలాంటి క్లిష్టమైన డ్యూయల్ క్యాన్సర్ కేసులో రెండేళ్లపాటు వ్యాధి రహిత ఫలితాన్ని సాధించడం యశోద హాస్పిటల్స్ అత్యాధునిక సాంకేతికతకు , అనుభవజ్ఞులైన ఆంకాలజీ బృందాల కే సాధ్యమైందని, రోగి కేంద్రిత వైద్య సేవలను అందిస్తున్నామనడానికి ఇది నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ. వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ఏఐబీఎస్ఎస్ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షునిగా ధూప్‌సింగ్ నాయక్



**తుర్కపల్లి,ప్రజాదర్బార్ మే 28:**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గుజ్వానికుంట తండాకు చెందిన సర్పంచ్ గుగులోతు ధూప్‌సింగ్ నాయక్‌ను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం ధూప్‌సింగ్ నాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ధూప్‌సింగ్ నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు దీరావత్ శ్రీను నాయక్,రాష్ట్ర నాయకులు బోయినపల్లి రమేష్ నాయక్,కిషన్ నాయక్,సుమన్ నాయక్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బంజారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# జిల్లాలో ఘనంగా బక్రీద్ పండుగలి

**-మసీదులు,ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు**
**-శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు,నాయకులు**





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి,ప్రజాదర్బార్,మే 28:**యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను ముస్లిం సమాజం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంది.ఉదయం నుంచే మసీదులు,ఈద్గాలు భక్తులతో కిటకిటలాడాయి.కొత్త దుస్తులు ధరించి ప్రత్యేక నమాజ్ నిర్వహించిన అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.నమాజ్ అనంతరం సంప్రదాయంగా ఖుర్బానీ కార్యక్రమాలు నిర్వహించారు.పండుగ సందర్భంగా పేదలకు మాంసం పంపిణీ చేస్తూ సామాజిక ఐక్యతను చాటారు.భువనగిరి,ఆలేరు,తుర్కపల్లి,యాదగిరిగుట్ట ప్రాంతాల్లోని ఈద్గాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.భువనగిరి పట్టణంలోని ఈద్గా వద్ద భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.జిల్లాలో పండుగ వాతావరణం శాంతియుతంగా,ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.భూదాన్



పోచంపల్లి,ప్రజాదర్బార్ :త్యాగానికి ప్రతీకైన బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పర్వదినాన్ని భూదాన్ పోచంపల్లి పట్టణంలో ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు.స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. అనంతరం కుర్బానీ సంప్రదాయాన్ని పాటిస్తూ మాంసాన్ని పేదలకు పంచారు.ఈద్గా వద్ద చౌటుప్పల్ సీఐ రాములు,ఎస్ఐ భాస్కర్ రెడ్డి హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదీనా మసీదు ఇమామ్ ఖాసీఫ్,మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం అలీ,మహమ్మద్ షరీఫ్,సయ్యద్ సాధక్,సయ్యద్ ఏజాస్,మహమ్మద్ అలీ పుల్లా,సయ్యద్ అజ్జు,మహమ్మద్ జహంగీర్,మహమ్మద్ రసూల్,ఉమర్,సయ్యద్ అబ్బాన్, నదీమ్,అన్వర్,జమీల్,అక్బర్,హైమద్, షేక్ జహంగీర్,వహీద్,మోహిన్, జబ్బార్,గాలిబ్,బాబా,అదనాన్,లతీఫ్,జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఈడీ దాడులను ఖండించిన సీపీఎం

**-తుర్కపల్లిలో నిరసన కార్యక్రమం**




**తుర్కపల్లి,ప్రజాదర్బార్ మే 28:**యాదాద్రి-భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో గురువారం సీపీఎం నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.కేరళ అసెంబ్లీ ప్రతిపక్ష నేత,సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు పినరయి విజయన్ పై ఈడీ దాడులకు నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈడీని ఉపయోగిస్తోందని ఆరోపించారు.ఈ చర్యలు రాజకీయ కక్షసాధింపులో భాగమని విమర్శించారు.ఇలాంటి దాడులతో సీపీఎం గానీ,పినరయి విజయన్ గానీ భయపడబోరని స్పష్టం చేశారు.కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు గడ్డమీది నరసింహ,తూటి వెంకటేశం,ఆవుల కలమ్మ,సీఐటీయూ నాయకులు మల్లేష్,చేతన్, నరసింహ, లక్ష్మి,సుశీల ,మమత,మాధవి తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఈ నెల 30లోగా పంపిణీకి సిద్ధంగా ఉంచాలి



**మిర్యాలగూడ, మే 28. ప్రజా దర్బార్:-**మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లలో పెండింగ్ పనులను ఈ నెల 30లోగా పూర్తిచేసి పంపిణీకి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బూరుగు చంద్రశేఖర్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ గుమస్తా కాలనీలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను గురువారం స్థానిక ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి తో కలిసి పరిశీలించారు. వచ్చే నెల రెండు నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. అనంతరం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనుల పురోగతి,పంపిణీ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు అవసరమైన సీసీ రోడ్లు, వాటర్ ట్యాంకులు, తాగునీటి నల్లాలు, విద్యుత్ పనులు, మరుగుదొడ్లు, విద్యుత్ నియంత్రికలు, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను నిర్ణీత సమయంలో పూర్తిచేసి పంపిణీకి సిద్ధంగా ఉంచాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత, త్రాగునీటి పైపులైన్లు, ట్యాంకుల క్లోరినేషన్, విద్యుత్ నియంత్రికల చుట్టూ ఫెన్సింగ్ తదితర పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులు కోరారు. పనుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆయా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఆర్డీవో



రమణారెడ్డి,తహశీ ల్దార్ శ్రీనివాస్, డీఈ లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణ తదితరులున్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక



# యువ సర్పంచ్ సాయికార్తిక్ గౌడ్ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణుల సందడి

**- 'ప్రజల కోసం నడిచే నాయకుడికి... ప్రజల ఆశీర్వాదాలే నిజమైన సంపద."**



**వట్‌పల్లి, మే 28(ప్రజాధర్బార్) :** వట్పల్లి మండల పరిధిలోని కేరూర్ గ్రామ యువ సర్పంచ్ శ్రీ పెద్దపట్ల సాయికార్తిక్ గౌడ్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మేడికుంద గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సాయికార్తిక్ గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, తమ్మన్న గారి శంకరప్ప, ప్రవీణ్ గౌడ్, ఏ. పోచయ్య, కే. ప్రభు, బి. ప్రవీణ్, ఆర్. పాండు, బి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. యువ నాయకుడు సాయికార్తిక్ గౌడ్ ప్రజలకు మరింత చేరువై గ్రామ అభివృద్ధికి సేవా భావంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల నడుమ కొనసాగగా, అభిమానులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వచ్చిన గ్రామ నాయకులు, కార్యకర్తలకు భోజనాలు ఏర్పాటు చేసి ఆతిథ్యం అందించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణుల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సేవలపై బైక్ ర్యాలీలు



**హైదరాబాద్, మే 28 (ప్రజా దర్బార్) :** చిన్న, మధ్య తరహా వ్యాపారులు(ఎంఎస్ఎంఈలు), స్వయం ఉపాధి రంగాల వారికి ఆర్థిక సేవలపై అవగాహన కల్పించేందుకు సారథి ఫైనాన్స్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహించినట్లు సారథి ఫైనాన్స్ తెలంగాణ రాష్ట్ర వ్యాపార విభాగాధిపతి హరీంద్ర బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ర్యాలీల సందర్భంగా వ్యాపారులు, చిన్న దుకాణదారులు, స్థానిక పారిశ్రామిక వేత్తలను నేరుగా కలిసి వ్యాపార రుణాలు, ఆర్థిక సేవలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అధికారిక రుణాల ప్రాధాన్యం, వ్యాపార విస్తరణకు అవసరమైన ఆర్థిక సహాయం, ప్రత్యేక రుణ పథకాల వివరాలను తెలియజేశారు. రెండో, మూడో శ్రేణి పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సమగ్రత పెంపొందించేందుకు సంస్థ కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. చిన్న వ్యాపారులతో బలమైన సంబంధాలు ఏర్పరచుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. మియాపూర్, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన ఈ ర్యాలీల్లో సంస్థ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# జిల్లాలో భక్తి శ్రద్ధలతో ఘనంగా బక్రీదు పండుగ..

**- ఈద్గా మైదానం వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు..**

**- శుభాకాంక్షలు తెలియజేసిన నేతలు..**



**ఆదిలాబాద్‌ప్రతినిధి ప్రజాదర్బార్ మే 28:**త్యాగానికి ప్రతీక ఈద్ అల్ అధా (బక్రీద్) పండుగను గురువారం ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈద్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానానికి ముస్లింలు భారీగా తరలివ చ్చారు. ఈ సందర్భంగా సామూహిక నమాజ్ ఆచరించారు. అనంతరం ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నమాజ్ పూర్తయిన తర్వాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ శు భాకాంక్షలు తెలుపుకున్నారు.



అదేవిధంగా బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపేందుకు వివిధ పార్టీల రాజకీయ నేతలు నాయకులు ఈద్గా మైదానం వద్దకు చేరుకున్నారు. ఇందులో భాగంగా ముస్లిం సోదరులను అలింగణం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది ఇలా ఉంటే బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఈద్గా మైదానం వద్ద, ఆయా మసీదుల వద్ద పోలీస్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.


# గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిపై తప్పుడు విమర్శలు మానుకోవాలి



**కొండపాక మే 28 (ప్రజాదర్బార్) :**గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిపై తప్పుడు విమర్శలు మానుకోవాలని బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య అన్నారు. గురువారం కొండపాక మండల పార్టీ అధ్యక్షులు లింగారావుతో కలిసి వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే తూంకుంట నర్సిరెడ్డి పై డిసిసి సిద్దిపేట అధ్యక్షులు ఆంక్షరెడ్డిపై అర్థాహితం లేని తప్పుడు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. నర్సారెడ్డిని ప్రశ్నించే ముందు మన గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ఏం చేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు. ఒక ఎమ్మెల్యేగా ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కూడా రాకపోవడం మీకు కనిపిస్తలేదా అని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నర్సారెడ్డి, ఆంక్ష రెడ్డిల పైన తప్పుడు విమర్శలు, ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నానన్నారు. ఈ సమావేశంలో బందారం సర్పంచ్ గంగాధర్, వెలికట్ట సర్పంచ్ మానస సురేందర్రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు పరశురాములు, కొండపాక మండలం మాజీ ఎంపీపీ అనసూయ కనకరాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదర్శన్ పలువురు పాల్గొన్నారు.

# శివన్నగూడలో మళ్లీ ప్రారంభమైన సీసీ కెమెరా సేవలు

**శివన్నగూడ, మే 28 (ప్రజాదర్బార్):**శివన్నగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సేవలు నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనుల కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన విషయం తెలిసిందే. గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి ఆదేశాల మేరకు ఈరోజు వెటర్నరీ హాస్పిటల్ పరిధిలో సీసీ కెమెరాల పునరుద్ధరణ పనులు పూర్తి చేసి సేవలను తిరిగి ప్రారంభించారు. గ్రామంలో భద్రత, పర్యవేక్షణ దృష్ట్యా సీసీ కెమెరాల సేవలు నిరంతరం కొనసాగుతాయని గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు. గ్రామ ప్రజల భద్రతకు గ్రామపంచాయతీ ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామంలో అన్ని ప్రాంతాల్లో పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.




శివన్నగూడలో భద్రత పెంపు: సీసీ కెమెరాల పునరుద్ధరణ!

# మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ

**- శాలువాతో సత్కరించిన కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ**

బూర్గంపాడు ప్రజాదర్బార్ మే 28లక్ష్మీపురం కాంగ్రెస్ నాయకులు బాదం నాగిరెడ్డి ఇంటికి విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కని కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోతు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పిడుగు కొండలరావు, గాదె సతీష్ రెడ్డి, పిడుగు వంశీ,పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మంత్రి సీతక్క అనంతరం పలువురు మహిళలు, అభిమానులు, నాయకులు ఆమెను కలిశారు. వారికి సానుకూలంగా స్పందించి ఆప్యాయతగా పలకరించిన సీతక్క.






# ప్రజల దేవుడు సీనియర్ ఎన్టీఆర్

**- తిర్యాణితో మరపురాని అనుబంధం**

**- మార్క శంకర్ గౌడ్**

**- ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ**



**తిర్యాణి, ప్రజాదర్బార్ 28,** మహానటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారని తిర్యాణి మండల ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకుడు మార్క శంకర్ గౌడ్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని కొమరం భీం చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అటు సినీ రంగంలోనూ, ఇటు రాజకీయాల్లోనూ పెను మార్పులు తీసుకువచ్చిన మహోన్నత నాయకుడన్నారు. పౌరాణిక పాత్రల్లో రాముడు, కృష్ణుడిగా నటించి తెలుగు ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. పార్టీ స్థాపించిన కొద్ది కాలంలోనే ప్రభుత్వం ఏర్పాటు చేసి, రాజకీయాలను మారుమూల ప్రాంతాలకు సైతం పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 1985లో ముఖ్యమంత్రి హోదాలో ఎన్టీఆర్ ఈ ప్రాంతంలోని గిన్నెధరి గ్రామంలో పర్యటించారని శంకర్ గౌడ్ గుర్తుచేశారు. ఆనాడు గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనం చేయడమే కాకుండా, రాత్రి అక్కడే బస చేసి వారి సాధకబాధకాలను తెలుసుకున్నారని వివరించారు. గిరిజన పిల్లలకు వారి సొంత భాషలోనే విద్యాబోధన అందాలనే సంకల్పంతో అప్పట్లోనే వెయ్యి మంది గిరిజన యువకులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు అందించిన మహనీయుడు ఎన్టీఆర్ అని శ్లాఘించారు. స్థానిక గిరిజనులు పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా, వారి సౌకర్యార్థం మాండలిక విధానాన్ని తీసుకువచ్చి తిర్యాణిని మండలంగా ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు ఎన్టీఆర్ అభిమానులు కుర్సెంగా మోతిరామ్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ఆడా తాను, కరిగంటి బాపు, మడావి, నర్సింగ్ రావు, బూదభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ పై సాంస్కృతిక సారథి కళా ప్రదర్శన



**ప్రజాదర్బార్,కరీంనగర్ :**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారథి శ్రీకాంత్ చారి కళాబృందం కరీంనగర్ రూరల్ ఎలబోతారం గ్రామంలో ఎండ దెబ్బ, వడగాలులు, ఉపశమనం పలు జాగ్రత్తల పై సాంస్కృతిక సారథి కళాబృందం పాటలు పాడుతూ అవగాహన కల్పించారు నెత్తికి రుమాల్ చుట్టుకోవాలి, చేతిలో గొడుగు, తెల్లని వస్త్రాలు, స్త్రీలు కాటన్ చీరలు ధరించాలనీ తెలియజేశార. మజ్జిగ, నిమ్మరసం శీతల పానీయాలు సేవించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు సగటున 5 లీటర్ల నీళ్లు తాగవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఎండ ముదరక ముందే పనులను చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో హెడ్ ఆఫీస్ రచయితల సంఘం ఇంచార్జ్ బోడ చంద్ర ప్రకాష్, గొల్లపల్లి శ్రీకాంత్ చారి, మురళి, శంకర్, తిరుపతి, అశోక్, శ్రీను, వాణి, ఝాన్సీ, అర్చన, స్నేహ, రాధ, లావణ్య, శ్రీలత, సంధ్య, సోనీ తదితరులు పాల్గొన్నారు..

# కాళేశ్వరం ఆటో యూనియన్ ప్యాసింజర్ కు 20రూ.లు మాత్రమే తీసుకోవాలి

**కాళేశ్వరం,మే28,ప్రజాదర్బార్:**సరస్వతి అంత్య పుష్కరాలు– 2026 లో భాగంగా కాళేశ్వరం గ్రామంలోని ఆటో యూనియన్ వారు ఆటో నడుపుకొనుటకు ప్యాసింజర్ చార్జీలు ఒక ప్యాసింజరుకు 20 రూపాయలు చొప్పున బస్టాండ్ నుండి సరస్వతి ఘాట్ వరకు తీసుకుంటారని ఆటో యూనియన్ వారు నిర్ణయించుకోవడం జరిగినది. కానీ కొంతమంది ఆటో డ్రైవర్లు ఒక ప్యాసింజర్ కి 30 రూపాయలు ఆ పైన డబ్బులు వసూలు చేస్తున్నారని పోలీసువారి దృష్టికి రావడం జరిగింది. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారి యొక్క ఆటోలను సీజ్ చేసి, కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్ల కు హెచ్చరించడం జరిగింది. ఎవరైనా ఆటో డ్రైవర్లు ఒక ప్యాసింజర్ కి 20 రూపాయల కంటే ఎక్కువ వసూలు చేస్తే పోలీస్ వారి దృష్టికి తీసుక రాగలరని గురువారం ఒక ప్రకటనలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ, మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి తెలియజేశారు.

# మోమిన్‌పేటలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**మోమిన్ పేట మే 28 ప్రజా దర్బార్.** మోమిన్‌పేట మండలతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. గురువారం మసీదుల్లో ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థించారు. అనంతరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. మోమిన్ పేట ఎస్ఐ భరత్ భూషణ్ స్థానిక నాయకులు సుభాష్ గౌడ్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.




# వీఓఏ ల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- వీఓఏల సమ్మెకు మద్దతు తెలిపిన బిజేపి**

**వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు**



**కుల్కచర్ల, మే28(ప్రజాదర్బార్)**తెలంగాణ రాష్ట్రంలో వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బిజేపి వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు డిమాండ్ చేశారు. కుల్కచర్ల మండల కేంద్రంలో వీఓఏ లు చేపట్టిన నిరవధిక సమ్మె వద్దకు స్థానిక సర్పంచ్ వార్వల అంజిలయ్య,మండల పార్టీ అధ్యక్షుడు గుడాల వెంకటేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాటన్ పల్లి అంజిలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె.మహిపాల్, స్థానిక నాయకులతో కలిసి చేరుకుని వారికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వీఓఏలు ఎంతో శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం సరికాదన్నారు .వివోఏలకు బిజేపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. బిజేపి పార్టీ తరపున శాసన సభ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లాలు,రాజు,ధనుంజయ్, వెంకట్, భూరకొండ అంజలయ్య,పర్సాపురం వెంకట్ రాములు,వీఓఏ ల అధ్యక్షురాలు లక్ష్మీ, శివరాములు, లలిత, కృష్ణవేణి,చంద్రయ్య, అనురాధ, కవిత, సునీత, శివ లీల, అంజిలయ్య, రమేష్, నర్సింలు, సునీత మండలంలో పరిధిలోని గ్రామ సంఘాల వీఓఏ లు పాల్గొన్నారు.

# జీవిత బీమా కుటుంబానికి ఎంతో ధీమా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్




**మద్దూర్ మండల్ మే 28 ప్రజా దర్బార్** మద్దూర్, మండలం లో నందిపాడు గ్రామంలో బాధిత కుటుంబాలకు స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ నరేష్ తో కలిపి భీమా చెక్కు పంపిణీ,జీవిత బీమా కుటుంబానికి ఎంతో ధీమా మరియు ఆర్థిక భద్రత కుటుంబానికి కల్పిస్తుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్, అన్నారు.

మరియు శ్రీరామ్ లైఫ్ భీమా చెక్కు ను బాధిత కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్, నరేష్, చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్, మాట్లాడుతూ. గత సంవత్సరం మద్దూర్ మండలం నందిపాడు గ్రామం లో చంద్రప్ప 36,000/– ల ప్రీమియం తో పాలసీ తీసుకోగా ఏడు నెలల తరువాత జ్వరం తో మరణించినందున వారి నామిని అయిన వారి భార్య లక్ష్మి కు 6,01,000/– రూపాయలు చెక్కు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏటీఎం శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ భీమ్ శంకర్, ఎగ్జిక్యూటివ్స్ నరేష్, పాండురంగం, ఆంజనేయులు, డెవలప్మెంట్ ఆఫీసర్ రాధమ్మ, సేల్స్ ఆఫీసర్స్ మరియు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**- ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసిన టిడిపి నాయకులు.**

**- టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ నేత ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**



వరంగల్ ప్రజాదర్బార్ మే 28: టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు జాతికి చేసిన సేవలు మరువలేనివని ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటామని టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ నేత తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సినీ హీరో టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతిని పురస్కరించుకొని గురువారం ఖమ్మం రోడ్డు లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలో వేసిన టిడిపి కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రంతో కూడిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయినప్పటికీ తెలుగుజాతి పేరు ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా వెలుగొందాయి అంటే అది స్వర్గీయ ఎన్టీఆర్ చూపిన మార్గమే అని అన్నారు. టిడిపిని స్థాపించి సీఎంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత నాటి ఎన్టీఆర్ ది అని అన్నారు. ఆయన పేరును నిలబెట్టేలా ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు యువ నాయకుడు లోకేష్ టిడిపిని ప్రజల్లో పదిలం చేసేలా కృషి చేస్తున్నారని అన్నారు. 20-20 విజయంతో చంద్రబాబు నాయుడు వేసిన అభివృద్ధి ఫలాలతో నేడు తెలంగాణ ధనిక రాష్ట్రం అయిందని ప్రస్తుతం ఆ ఫలాలను ప్రజలకు అందనీయకుండా నాయకులు పంచుకు తింటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రాబల్యం ఉండకుండా కుటిల రాజకీయం ఇక్కడి నేతలు చేశారని కానీ ప్రజల్లో టిడిపి స్థానం పదిలంగా ఉందని రాబోయే రోజుల్లో తెలంగాణలో టిడిపి తన పూర్వ వైభవాన్ని తిరిగి సంపాదించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న రవి, వీరన్న, పోలేపాక సాయికుమార్, అంగుల రాజు, ఎన్టీఆర్ మొగిలి, తౌటం సంపత్ కుమార్, చుంచు మాధవ్, అనుముల రాజు, సిరబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు.

## ప్రపంచ శాంతి తోపాటు మానవులంతా ఒక్కటే

రామకృష్ణాపూర్, మే 28(ప్రజా దర్బార్): ముస్లిం సోదరులు అతి పవిత్రంగా భావించే అతిపెద్ద బక్రీద్ పండుగ రామకృష్ణాపూర్ లోని ఈద్గా మైదానంలో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ వేడుకలను జరుపుకున్నారు. గురువారం ఉదయం ఈద్గావద్ద ముస్లిం సోదరులు అందరూ కలిసి నమాజ్ ప్రార్థనతో అల్లాను వేడుకున్నారు. బక్రీద్ అంటే త్యాగమని, అల్లా పై పూర్తి విశ్వాసం కలిగి ఉండి, ప్రపంచంలో మనసులంతా సమానమేనని, శాంతితో అందరూ ఐక్యంగా ఉండాలనేదే బక్రీద్ ఉద్దేశమని మత పెద్దలు పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ ఎస్సై జాడీ శ్రీధర్ తన సిబ్బందితో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్ అజీజ్, యాకుబ్ అలీ, అక్బర్ అలీ, సలీం పాషా, లాడెన్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పై సాంస్కృతిక సారథి కళా ప్రదర్శన



ప్రజాదర్బార్, కరీంనగర్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ నేతృత్వంలో తెలంగాణసాంస్కృతిక సారథి శ్రీకాంత్ చారి కళాబృందం కరీంనగర్ రూరల్ ఎలబోతారం గ్రామంలో ఎండ దెబ్బ, వడగాలులు, ఉపశమనం పలు జాగ్రత్తల పై సాంస్కృతిక సారధి కళా బృందం పాటలు పాడుతూ అవగాహన కల్పించారు నెత్తికి రుమాల్ చుట్టుకోవాలి, చేతిలో గొడుగు, తెల్లని వస్త్రాలు, స్త్రీలు కాటన్ చీరలు ధరించాలనీ తెలియజేశార. మజ్జిగ, నిమ్మరసం శీతల పానీయాలు సేవించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు సగటున 5 లీటర్ల నీళ్లు తాగవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఎండ ముదరక ముందే పనులను చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో హెడ్ ఆఫీస్ రచయితలసంఘం ఇంచార్జ్ బోడచంద్ర ప్రకాష్, గొల్లపల్లి శ్రీకాంత్‌చారి, మురళి, అశోక్, శ్రీను, వాణి, ఝాన్సీ, అర్చన, స్నేహ, రాధ, లావణ్య, శ్రీలత, సంధ్య, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర ఐపీఎస్



కామారెడ్డి మే 28 ( ప్రజా దర్బార్ జిల్లా ప్రతినిధి ): బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీనీ జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర ఐపీఎస్ మర్యాదపూర్వ కంగా కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు శీతల పానీయాలు మరియు అల్పాహారం పంపిణీ



పెంచికల్ పేట్, మే 28,ప్రజాదర్బార్ : పెంచికల్‌పేట్ మండలంలోని కమ్మర్ గాం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు సర్పంచ్ కొండ్రా సులోచన--భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ కుడ్మెత తిరుపతి ఆధ్వర్యంలో శీతల పానీయాలు మరియు అల్పాహారం పంపిణీ చేశారు. తీవ్ర ఎండల నేపథ్యంలో కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూలీల సంక్షేమానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో రవాణా సేవలను అందిస్తున్న ముస్లిం సోదరులకు దుస్తులు నగదు ప్రోత్సాహాలు అందజేత



**- జిల్లా కలెక్టర్. ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి మే 28 ( ప్రజాదర్బార్ జిల్లా ప్రతినిధి ): బక్రీద్ పండగ సమయంలో కూడా మహారాష్ట్ర కర్ణాటక నుంచి వచ్చి వరి ధాన్యం రవాణా సేవలను నిరంత రాయంగా కొనసాగిస్తూ రైతులకు సహకరిస్తున్న డ్రైవర్ల సేవలను అభినం దిస్తూ వారికి దుస్తులు నగదు ప్రోత్సాహకాలు జిల్లా కలెక్టర్ అందజేసి ప్రశంసిం చారు. ఈ కార్య క్రమంలో సంబంధిత శాఖల అధికా రులు, రవాణా దారులు, డ్రైవర్లు, మిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మకు నీరెత్తిన యంత్రాంగం..!

### 'ట్రిపుల్ ఆర్' అక్రమ దందాపై అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..?



ప్రజాదర్బార్

అధికారుల 'మామూలు' నిద్ర..

అక్రమ వెంచర్‌లో జోరుగా ప్లాట్ల విక్రయాలు!

Thursday, May, 28, 2026

రియల్ దందా.. పర్మిషన్లు లేవు..

అధికారుల అలసత్వం - కేటుగాళ్ల దందా.. ప్లాట్లు కొన్నవారి గతి ఏమిటంటా?

దొంగ చేతికి తాళాలు.. పోలీసుల అలసత్వం ప్లాట్లు కొన్నవారి గతి ఏమిటంటా?


**చింతపల్లి,మే 28 (ప్రజాదర్బార్ ప్రతినిధి):** చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలోని సర్వే నంబర్ 527లో సాగుతున్న 'ట్రిపుల్ ఆర్' అక్రమ ఫామ్ ల్యాండ్ దందాపై పత్రికలు సాక్ష్యాధారాలతో సహా సంచలన కథనాలు ప్రచురిస్తున్నప్పటికీ, స్థానిక అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడం ఇప్పుడు నియోజకవర్గంలో తీవ్ర వివాదానికి దారితీస్తోంది. అక్రమార్కులు యథేచ్ఛగా నిబంధనలను తుంగలో తొక్కుతుంటే, బాధ్యత గల అధికారులు మాత్రం 'మామూళ్ల' మత్తులో జోగుతున్నారా? అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ నివేదిక ఇచ్చినా ఉలుకేది? ప్రజా అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సాగుతున్న ఈ అక్రమ వెంచర్‌పై ఎక్సైజ్ శాఖ ఎస్సై బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు స్పష్టంగా గుర్తించింది. అయినప్పటికీ, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటాన్ని అదనుగా భావించిన రియల్ ఎస్టేట్ కేటుగాళ్లు.. ఏకంగా 90 శాతానికి పైగా ప్లాట్లను అక్రమంగా విక్రయించి కోట్లాది రూపాయలు స్వాహా చేసినట్లు సమాచారం అందుతోంది. పర్యావరణం ధ్వంసం.. అనుమతులు శూన్యం! ?కనీసం గ్రామ పంచాయతీ అనుమతి గానీ, హెచ్‌ఎండీఏ లేదా ఎల్పీ నెంబర్లు గానీ లేకుండానే ఈ భారీ వెంచర్‌లో రోడ్లు వేసేశారు. అంతటితో ఆగకుండా పర్యావరణ చట్టాలను పూర్తిగా ఉల్లంఘిస్తూ వందలాది తాడి చెట్లను నరికేసి, అక్కడికక్కడే తగులబెట్టిన ఘోరం కళ్లముందే కనిపిస్తున్నా పర్యావరణ, రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

## నిరుపేదలకు పేదలకు భరోసా కాంగ్రెస్ పార్టీ - ఎమ్మెల్యే బొజ్జు పటేల్



జన్నారం,మే 28 (ప్రజాదర్బార్): ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన ప్రేమలతకు వైద్య సహాయం కోసం మంజూరైన రూ. 5 లక్షల సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన అందజేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు . కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీరా నందు నాయక్, కండ్ల చంద్రయ్య , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యం తో యువకుడి ఆత్మహత్య



లక్సెట్టిపేట, మే27 (ప్రజాదర్బార్): కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న యువకుడు ఆ బాధ భరించలేక చివరకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లక్సెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ కథనం మేరకు మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి అజయ్ 19 అనే యువకుడు గత కొద్ది కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. 9 నెలలుగా కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రులలో చూపించి వైద్యం అందించి మందులు వాడుతున్నప్పటికీ వ్యాధి నయం కాలేదు. దీంతో మన వేదనకు గురయ్యాడు. ఇదే క్రమంలో ఈనెల 26న నొప్పి తీవ్రంగా రావడంతో ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు అక్కడి నుండి హైదరాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తల్లి సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి మహిళా మృతి



**కొండపాక (ప్రజాదర్బార్) మే28:** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొగ్గుల లక్ష్మి (40) అనే వివాహిత మేకల మేత కోయడానికి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తగిలి కిందపడి మృతి చెందింది. పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లక్ష్మి ఉదయం ఇంటి సమీపంలోని చెట్టు వద్దకు మేకలకు మేతకోసం ఆకులు కోయడానికి వెళ్లింది. ఈ క్రమంలో చెట్టు ఎక్కిన క్రమంలో 11కేవీ విద్యుత్ వైర్లు తగిలి ఆమె ఒక్కసారిగా కిందపడిపోయి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి మరిది ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు



జన్నారం ,మే 28 (ప్రజాదర్బార్): మండలం లో ప్రేమకు, త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను మండలంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గురువారం జన్నారం, పొన్కల్ గ్రామాల ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ త్యాగం, సేవాభావానికి ప్రతీక అని మత పెద్దలు అన్నారు. నమాజ్ అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకోగా, పలువురు ప్రేమపూర్వకంగా విందులు ఏర్పాటు చేశారు.

# తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం..

**- 600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం..**

**- రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు..**

**- జిల్లా కలెక్టర్ ప్రకటన**

ప్రజాదర్బార్, కరీంనగర్ :

అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా ధాన్యం కొనుగోలు పురోగతిపై సమీక్ష నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రైతులు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు స్వీకరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో తడిసిన సుమారు 600 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసి మండలాల వారీగా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు. కరీంనగర్ మండలంలోని పాక్స్ కరీంనగర్ కేంద్రంలో 600 క్వింటాళ్లు, గంగాధర మండలంలోని పాక్స్ గంగాధరలో 1200 క్వింటాళ్లు, లక్ష్మీదేవిపల్లిలో 400 క్వింటాళు,, చెర్లపల్లి (ఎన్)లో 400 క్వింటాళ్లు, ర్యాలపల్లిలో 320 క్వింటాళ్లు, కొండయ్యపల్లిలో 200 క్వింటాళ్లు, వెంకటాయిపల్లిలో 160 క్వింటాళు,, మంగపేటలో 120 క్వింటాళ్లు, మధురానగర్‌లో 40 క్వింటాళ్లు,





నర్సింహులపల్లిలో 240 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా చొప్పదండి మండలంలోని పాక్స్ చొప్పదండి కేంద్రంలో 800 క్వింటాళ్లు, రామడుగు మండలంలోని తిర్మలాపూర్‌లో 1230 క్వింటాళ్లు, గన్నేరువరం మండలంలో 290 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో రెండు లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు రూ.488.52 కోట్లను ఇప్పటికే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

మొక్కజొన్న కొనుగోళ్లను మరింత వేగవంతం చేశామని, కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ధాన్యం, మొక్కజొన్న నిల్వ, రవాణా, హమాలీ, ఆన్‌లైన్ నమోదు అంశాల్లో ఎటువంటి ఆటంకాలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గన్ని బ్యాగులు, హమాలీలు,

లారీల కొరత లేకుండా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే జిల్లాలో గణనీయ స్థాయిలో కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ప్రక్రియను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ రైతులకు తక్షణ సహాయం అందిస్తున్నారని తెలిపారు.

రైతులు తమ పంటను నిర్భయంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. 115 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసి వేశామని పేర్కొన్నారు. మిగిలిన కేంద్రాల్లోనూ కొనుగోలు మరింత వేగవంతం చేసి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

## నేరెళ్ళ శ్రవణ్ కుమార్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు మాజీ మంత్రి సుద్దాల దేవయ్య




మల్యాల/ జగిత్యాల/ మే,28 (ప్రజా దర్బార్ ): బీజేపీ మాజీ మల్యాల మండల అధ్యక్షుడు నేరెళ్ళ శ్రవణ్ కుమార్ రెడ్డి అకాల మరణం పట్ల మల్యాల మండల బీజేపీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రస్తుత మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో శ్రవణ్ కుమార్ రెడ్డి సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కాంక్షిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.?ఈ సంతాప సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సుద్దాల దేవయ్య మాట్లాడుతూ.. శ్రవణ్ కుమార్ రెడ్డి అకాల మరణం బీజేపీ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. సమాజ సేవలో, రాజకీయాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని కొనియాడారు. వారి కుటుంబానికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్తూ, తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# సర్వీస్ రిజిస్టర్ల డిజిటలైజేషన్ ప్రారంభం.

దండేపల్లి, మే 28 (ప్రజా దర్బార్) :రాష్ట్ర ఖజానా ఖతాళ శాఖ, తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు, ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్ల డిజిటలైజేషన్ ప్రక్రియ యుద్ధప్రాతిపదికన ప్రారంభమైం ది. ఈ నెల 31వ తేదీ లోపు ఈ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలనే ఉన్నతాధికారుల ఉత్తర్వుల ప్రకారం, గురువారం దండేపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో డిజిటలైజేషన్ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు సంఘర్ష్ రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ తమ సర్వీస్ రిజిస్టర్లలోని వివరాలను పూర్తిస్థాయిలో సరిచూసుకుని, ఎలాంటి ఆలస్యం లేకుండా డిజిటలైజేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు ఉపాధ్యాయులందరూ విధిగా సహకరించాలని



ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మనోహర్, తిరుపతి,రాజన్న, రమేష్, శ్రీనివాస్, రవీందర్,గంగన్న,అరుణ, వెంకటలక్ష్మి,ధనలక్ష్మి, మల్లేశం, రవి పాల్గొన్నారు.

# ఘనంగా వీర్ సావర్కర్ 143వ జయంతి వేడుకలు

సదాశివనగర్, మే 28 (ప్రజాదర్బర్ ప్రతినిధి): సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్ 143వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉప సర్పంచ్ ఎడ్ల గంగారం ముఖ్య అతిథిగా హాజరై వీర్ సావర్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాల్గొన్న సంఘ సభ్యులు దేశభక్తి నినాదాలతో కార్యక్రమ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా జిల్లా సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు అమృత రాజేందర్ ప్రసంగిస్తూ వీర్ సావర్కర్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అపార ధైర్యసాహసాలు, త్యాగభావం ప్రదర్శించిన మహనీయుడని కొనియాడారు. యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం అలవరచుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపుని చ్చారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పెద్దబీర దామోదర్, మోతాజిగారి రామారావు, భాస్కర్ రావు, గోపాల్ రావు, రంజిత్. కన్నయ్య, శివాజీ, రవి.రాజేందర్ మధు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు.



దండేపల్లి, మే 28(ప్రజా దర్బార్) : దండేపల్లి మండల కేంద్రంతో పాటు తాళ్ళపేట, ముత్యంపేట గ్రామాల్లో గురువారం ముస్లింలు బక్రీద్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించుకున్నారు. త్యాగానికి, జీవకారుణ్యానికి ప్రతీకగానిలిచే ఈ పండుగను పురస్కరించుకుని మండలంలోని ముస్లిం సోదరులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగను పురస్కరించుకుని గురువారం ఉదయం ముస్లిం సోదరులు, చిన్న పెద్ద అనే తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గాలు, మసీదులకు భారీగా చేరుకున్నారు. ఈద్గాల వద్ద ఇమామ్‌ల నేతృత్వంలో ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి, దేశ సౌభాగ్యం, వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేక దువా చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఇస్లాం సాంప్రదాయం ప్రకారం అల్లాహ్ పేరిట ఖుర్బానీ బంధుమిత్రులకు, పేదలకు పంపిణీ చేశారు. పండుగ సందర్భంగా ముస్లింల ఇళ్లు బంధుమిత్రుల రాకతో కోలాహలంగా మారాయి.

# రైతులకు లాభసాటి కలిగించే విధానాలే కాంగ్రెస్ లక్ష్యం



**– మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే28 ( ప్రజా దర్బర్): పెద్దమందడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ విమర్శలపై గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాత్రికేయుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఇదే సందర్భంలో పార్టీ నుండి నూతనంగా మండల అధ్యక్షులు కొమ్ము వెంకటస్వామి, పెద్దమందడి, ఘనపూర్ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి,ని వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కే రామకృష్ణారెడ్డి తో పాటు ముఖ్య నాయకులు, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పదవులు పొందిన వారికి శాలువాలు పూలమాలలతో సత్కరించి స్వీట్స్ పంచారు. అనంతరం ఆర్ కే మాట్లాడుతూ ప్రజా పాలనపై కొంతమంది దుష్ట శక్తులు పని కట్టుకొని లేనిపోని మాటలతో ప్రజల్లో ప్రభుత్వం పైన విమర్శలు చేయుటయే వారి పని పెట్టుకున్నారు. నిన్న కొంతమంది పనిగట్టుకోని తడిసిన ధాన్యం అంటూ కల్లాల చుట్టూ తిరిగి రైతులకు మాయమాటలు చెప్పి వెళ్ళిపోయారు. వారు తిరిగి ఏం సాధించారు రైతులకు ఎలాంటి మేలు చేశారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో వారు చేసిన తప్పులకే కొనుగోలు కేంద్రాల ధాన్యాం రైస్ మిల్లులకు చేరలేకపోతున్నాయి. గతంలో వారి సౌలత్ కోసం వారి అనుకూల ఉన్నవారికి రైస్ మిల్లులను అంట కడుతూ రైస్ మిల్లు లేకున్నా కూడా ధాన్యాన్ని రేకుల షెడ్డులో దించి ఆ రైస్ మిల్లర్ యజమానులు ప్రభుత్వ సొమ్మును స్వాధీనం చేసుకొని ప్రభుత్వానికి బియ్యం ఇయ్యలేకపోవటంతో అప్పుల పేరుతో ఒక్కొక్క రైస్ మిల్లు సుమారు ఐదు నుండి 10 కోట్లు బకాయిలు ఉన్న వాటికి నేటి ప్రభుత్వం పరిమిషన్లు ఇవ్వనందున కొంత సమయం పట్టింది. తడిచిన ధాన్యాన్ని కూడ రైతులకు ఎలాంటి భారం జరగకుండా ప్రతి గింజను కూడా కొనుగోలు చెయ్యాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు ఎమ్మెల్యే ద్వారా అందాయి వనపర్తి శాసనసభ్యులు ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల మంత్రితో ప్రత్యేక అనుమతులు తీసుకొని సమస్యను పరిష్కరించుట కోసం అందుబాటులో ఉన్న షెడ్డు ఏర్పాటుకు అనుమతులు తీసుకొని గ్రామాలలో ఎక్కడ అందుబాటులో ఉన్న రైస్ మిల్లర్ల తో చర్చించి అద్దెకు తీసుకొని శరవేగంగా ధాన్యం తరలించుట జిల్లా యంత్రాంగం కూడ ఎంతో కృషి చేస్తుందని ఇవి ఏమి కనబడనట్లు విమర్శించడం మాని రైతులకు సహకరించాలని ప్రతి విమర్శ చేశారు. మండల నాయకులు కూడ రైతులపై ప్రేమ చూపాలే తప్ప ప్రభుత్వంపై బురద చల్లటం మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

గతంలో మంత్రి మాట్లాడిన మాటలను ఆయనే స్వయంగా యూట్యూబ్ ఛానల్ లో చూసుకోవాలని వ్యవసాయ మార్పు కోసం పామాయిల్ మొక్కలను ప్రోత్సహించటం లేదని ఆయన మాటలను ఒకసారి సంబంధిత శాఖలో నిజాలు తెలుసుకొని రికార్డు ప్రకారంగా మాట్లాడాలని ఆయన దూయబట్టారు. ప్రజా పాలన ప్రభుత్వంలో గత ప్రభుత్వం కొద్ది మెరుగైన విధానాలను రైతులకు చేరువ చేయటంలో ముఖ్యమంత్రి గారి కృషి ఎంతో ఉందని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యే గారి చోరువతో రైతులకు నాలుగైదు రోజుల్లో ఏ గ్రామాల్లో కూడ కొనుగోలు కేంద్రాలలో నిలిచి ఉన్న ధాన్యం , తడిచిపోయిన, మొలకెత్తిన అయిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా పూర్తి ఏర్పాట్లు చేసినందుకు మరోసారి మండల పార్టీ తరఫున ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ గంగమ్మ, కె స్వరూప, ఎం రాములు, శ్రీశైలం, సి వెంకటయ్య, వెంకట్రాంరెడ్డి, ఎస్ రవి, సిద్దయ్య, నాగన్న,సుదర్శన్ రెడ్డి, చిన్న మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ళపై కూర్చొని నిరసన.

దండేపల్లి, మే 28(ప్రజా దర్బార్) : దండేపల్లి మండల కేంద్రంలో ఐకెపి వీఓఏల సమ్మె ఉధృతంగా కొనసాగుతోంది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వారు చేపట్టిన నిరసన దీక్షలు గురువారానికి 11వ రోజుకు చేరుకున్నాయి. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో వినూత్న నిరసన చేపట్టారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా వీఓఏలు మోకాళ్లపై కూర్చొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు బద్రి సత్తన్న మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న తమను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. 11 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తున్నా అధికారుల్లో చలనం లేకపోవడం వల్లే మోకాళ్లపై కూర్చొని నిరసన తెలపాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు కొప్పుల లింగన్న,



కార్యదర్శి మంగ, ఉపాధ్యక్షుడు ముత్యం శ్రీనివాస్, సలహాదారులు బొలిశెట్టి అనంతలక్ష్మి, భూలక్ష్మి, గుమ్మడి విమల, అలిశెట్టి సునీత, గూడా రజిని పాల్గొన్నారు.

# సింగరేణిలోనే శ్రీరాంపూర్ ఏరియా పర్సనల్ విభాగం ఉద్యోగుల పనితీరు భేష్...



**– జీఎం మునిగంటి శ్రీనివాస్**

నస్పూర్, మే 28 (ప్రజాదర్బార్) : ఉద్యోగుల టెర్మినల్ బెనిఫిట్స్, సీపీఆర్ఎంఎస్ కార్డుల మంజూరి, ట్రాన్స్‌ఫర్స్, ప్రమోషన్స్, క్వార్టర్స్ కేటాయింపు ఇలా అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలతోపాటు ఉద్యోగులు వారి కటుంబ సభ్యుల వివరాల నమోదు వంటి సేవల విషయంలో డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్ పర్యవేక్షణలో శ్రీరాంపూర్ పర్సనల్ విభాగం ముందువరుసలో నిలుస్తోంది జియం అన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల గైర్హాజరు విషయంలో క్రమశిక్షణ చర్యలు, అప్పీళ్లను త్వరితగతిన పూర్తి చేస్తూ కంపెనీ వ్యాప్తంగా అన్నీ ఏరియాలకంటే ముందంజలో నిలుస్తూ ఏరియాకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని అభినందించారు. ఈ సందర్భంగా సంబంధిత విధులలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన సీనియర్ అసిస్టెంట్ ఆకుల అఖిల, డీవై పీఎం జీకే కిరణ్ కుమార్ల ను ప్రోత్సాహక బహుమతితో జీఎం మునిగంటి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని పర్సనల్ విభాగంలోని ఇతర అధికారులు, ఉద్యోగులు నిబద్దతతో తమ తమ విధులు నిర్వహిస్తూ సంస్థలో శ్రీరాంపూర్ ఏరియాకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.


ప్రతీ ఒక్కరు సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీవై పీఎం కిరణ్, సీనియర్ పీఓలు మురళి, ప్రశాంత్, సురేందర్, పర్సనల్ విభాగం ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా సంస్కృతులకు అపార సేవలందించిన మహనీయుడు సురవరం ప్రతాప్ రెడ్డి

**– ఎమ్మెల్యే టి మేఘారెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే28 ( ప్రజా దర్బర్): వనపర్తి నియోజకవర్గ మొట్టమొదటి ఎమ్మెల్యే, తెలుగు భాషా సంస్కృతులకు అపార సేవలందించిన మహనీయుడు సురవరం ప్రతాప్ రెడ్డి అని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.సురవరం జయంతి సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోనూ వారు సురవరం ప్రతాప్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు అర్పించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రముఖ చరిత్రకారుడు, రచయిత, పత్రిక సంపాదకుడు అయిన సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.తెలంగాణ ప్రాంత చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప మేధావిగా ఆయన పేరు చిరస్మరణీయం అని ఆయన పేర్కొన్నారు.

తెలుగు భాష అభివృద్ధికి, సామాజిక చైతన్యానికి, ప్రజల్లో విజ్ఞాన వికాసానికి ఆయన చేసిన కృషి అపారమైందన్నారు.గోల్కొండ పత్రిక" ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సామాజిక సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి ని ఆయన కీర్తించారు.



తెలంగాణ చరిత్రను పుస్తక రూపంలో అందించి భవిష్యత్ తరాలకు అమూల్యమైన వారసత్వాన్ని అందించారన్నారు.సాహిత్యం, చరిత్ర, జర్నలిజం రంగాల్లో ఆయన చేసిన సేవలు నేటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరం ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొనిసమాజ సేవలో ముందుకు సాగాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోవనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ అధ్యక్షులు కదిరి రాములు, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు మైనార్టీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బక్రీద్ వేడుకల్లో మంత్రి కొండ సురేఖ

**– వరంగల్ తూర్పు లో ముస్లింల తో కలిసి పలు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన మంత్రి.**

**– మైనారిటీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని స్పష్టీకరణ**

వరంగల్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే28: ప్రేమ ఆప్యాయత తోటి వారికి సాయం చేయాలనే దయ గుణాన్ని తెలియచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు ఈద్గాలో ముస్లింలతో కలిసి మంత్రి కొండ సురేఖ మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ నాయకులు కొండ మురళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా ఎల్బీనగర్లో డివిజన్ నాయకుడు మాజీ కార్పొరేటర్ పుర్ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నేరుగా జెమినీ టాకీస్ వద్ద ఉన్న ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తదనంతరం ఖిలా వరంగల్ పోర్టులోని ఈద్గాలో తవక్కల్ వెల్ఫేర్ ట్రస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ జబ్బర్ ఆధ్వర్యంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో పాల్గొనీ ప్రత్యేక ప్రార్థన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అల్లాహు దయవల్ల తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రజలు సుఖ సంతోషాలతో హిందూ ముస్లింస్ కలిసి బ్రతుకుతున్నారని అన్నారు.

**ముస్లిం సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని స్పష్టం చేశారు. అందులో భాగంగా ఇల్లులేని పేదలకు ఇండ్లను అందిస్తున్నామని షాదీ ముబారక్, లు అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే పండుగల సమయంలో ప్రార్థనల కోసం ఈద్గాలను ఇప్పటికే





అభివృద్ధి చేశామని మరింత అభివృద్ధి కోసం నిధులను అందించడానికి వెనుకాడబోమని అన్నారు. ముస్లిం సోదరుల కోసం తాను చొరవ తీసుకొని పేదలకు 350 మందికి ఇల్లులు ఇప్పిస్తానని క్యాంప్ ఆఫీసులో శుక్రవారం వచ్చి తనను కలుసుకోవాలని ముస్లింలు ఐక్యంగా ఉంటారు కాబట్టి అందరికీ ఒకే చోట ఇల్లులు ఇప్పించే బాధ్యత తాను తీసుకుని మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా అందిస్తానని మాజీ ఎమ్మెల్సీ కొండ మురళి ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్ రాజ్, కాంగ్రెస్ నాయకులతో పాటు ఎల్బీనగర్ ఈద్గా అధ్యక్షులు ఘన్ని అబ్దుల్ అజీజ్,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సాదిక్, మహమ్మద్ అబ్దుల్లా, కమిటీ బాధ్యులు షేక్ హుస్సేన్, ఖాదర్, వాజిద్, ఖిలా వరంగల్ పోర్టు ఈద్గా కమిటీ మాజీ సభ్యులు చాంద్ పాషా, మీర్జా హసన్ బేగ్, ఇంతియాజ్, అత్తర్, మాషూక్, దస్తగిరి, ముస్తఫా, సాదిక్, సలీం, సర్వర్, అంకుష్ , అయ్యగారు నోమాన్ రాజా మత పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగాఎన్టీఆర్ జయంతి వేడుకలు

జన్నారం , మే 28 ( ప్రజాదర్బార్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

ఈకార్యక్రమాన్ని తెలంగాణ తెలుగు దేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటరీ అడహక్ కమిటీ సభ్యులు పులిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యం లో నిర్వహించారు .

ఎన్టీఆర్ పేదల సంక్షేమం కోసం రెండు రూపాయల కిలో బియ్యం, కూడు–గూడు–నీడ వంటి పథకాలను ప్రవేశపెట్టి, పటేల్–పట్వారీ




వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకొచ్చిన మహానుభావుడని నాయకులు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ప్రసాద్, గంధం పద్మారావు, ముత్యం పెల్లి నవీన్, పులిశెట్టి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com